PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 112 | 05 బుధవారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## జల్‌జీవన్ పనుల్లో వేగం పెంచండి

● అధికారులకు పవన్ ఆదేశం

అమరావతి,ఆగస్ట్4(ప్రజా సీమ )



ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల్లో మరింతగా వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తీర ప్రాంతాల తాగునీటికి జల్ జీవన్‌తో భద్రత కల్పించాలని వెల్లడించారు. లక్ష్యం దిశగా అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు వచ్చాయని తెలిపారు. రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఆయా నిర్మాణాల పనులను వేగవంతం చేశామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి చేశామని వివరించారు. నాణ్యత ప్రమాణాలను స్వయంగా తాను పరిశీలిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# సమాజంలో మార్పు కోసమే

మిగతా 2లో



ప్రజలకు తెలిసేలా రాష్ట్ర సమగ్ర సమాచారం

వైసీపీ అధికారంలో ఉండగా 10.3 శాతం వృద్ధి

ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించాం

అమరావతి,ఆగస్ట్4(ప్రజా సీమ )

రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సంపద పెరిగితేనే ఉపాధి పెరుగుతుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 10.3 శాతం మాత్రమే వృద్ధి సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.జీవన ప్రమాణాలు పెంచగలిగితేనే సంతృప్తి. సమాజంలో మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. పీ4 వల్ల 2.4లక్షల కుటుంబాలకు సాయం అందుతోంది. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రథమ ప్రాధాన్యం. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. అందుకే.. మార్గదర్శి- బంగారు కుటుంబం నినాదం తీసుకొచ్చానని చంద్రబాబు వివరించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. ప్రజలకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నా.. ఇదొక చారిత్రక అంశం. ఇప్పటి వరకు ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం. ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉండేది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104, ఏపీలో తలసరి ఆదాయం రూ.93,903. ఈ పరిస్థితుల నుంచి సీఏజీఆర్ 13.5 శాతం వృద్ధి స్థాయికి చేరాం. 2019-24 మధ్య జీఎస్‌డీపీ వృద్ధిరేటు 3.18 శాతం తగ్గింది. వృద్ధిరేటు తగ్గడంతో రూ.6.94లక్షల కోట్ల నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం బాగా పనిచేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం నిదర్శనం అన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని అన్నారు. భవిష్యత్తు అనుసంధానానికి అంతర్జాతీయ గేట్‌వేగా తయారు చేశాం. రెండు తెలుగు రాష్ట్రాలు కూడా నేనే అభివృద్ధి చేశా. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశాం. పాలన బాగుంటే దాని ఫలితాలు ప్రజా జీవితంలో ప్రస్ఫుటం అవుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం.

## ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

● బిజెపి సహా అన్ని పార్టీలకు ఇక ముప్పే

పాట్నా,ఆగస్ట్4(ప్రజా సీమ )



బీహార్‌లో బిజెపి తీరును ప్రజలు వ్యతిరేకిసక్తున్నారనడానికి బాంకీపూర్ ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమని చెప్పాలి. బిజెపి కంచుకోటను వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బద్దలు కొట్టారు. నిజానికి అక్కడ ( ఐదేళ్ళక్రితం ఎన్నికల వ్యూహకర్త పాత్రకు స్వస్తిచెప్పి, రెండేళ్ళపాటు బిహార్ అంతా కాలినడకన కలయదిరిగి, ఓ. ఓ మూడున్నరశాతం ఓటువాటా దక్కింది కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవలేదు. ఆ ఘోర పరాజయం నుంచి ఏడాది తిరిగేసరికి ఇప్పుడు దక్కిన విజయం ఆయనకు పెద్ద ఉపశమనం. తాను ఇప్పుడు ఓడినా పోయేదేమీ లేదని, ఒకవేళ నెగ్గితే, ఏకంగా బీజేపీ అధ్యక్షుడి కుటుంబాన్ని ఢీకొని, కంచుకోటను స్వాధీనం చేసుకున్న ఘనత దక్కుతుందని పీకే అనుకొనివుంటారు. ...మిగతా 2 లో...

## చంద్రబాబుపై అక్కసుతో విషం చిమ్ముతున్న జగన్

● అమరావతిని జీర్ణించుకోలేకే విమర్శలు

● మండిపడ్డ మంత్రులు అనగాని, సవిత,నారాయణ

● అమరావతి పనులను పరిశీలించిన మంత్రులు



అమరావతి,ఆగస్ట్4(ప్రజా సీమ ):

చంద్రబాబుపై ఉన్న అక్కసుతో జగన్ అమరావతిపై నాడు వైఎస్ జగన్ విషం చిమ్మారని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహించారు. అబద్దాల పునాదులపై అధికారంలోకి వచ్చాక అమరావతిపై జగన్ బురద జల్లారని ఫైర్ అయ్యారు. ముందు రాజధాని అమరావతికి ఒకే అన్నారని.. ఆ తర్వాత మూడు రాజధానులు, ఇప్పుడు మావిగాన్ అన్నారని ప్రస్తావించారు. ఈ మేరకువైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ...మిగతా 2 లో...

## కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది: కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్4(ప్రజా సీమ )

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.

...మిగతా 2 లో...

## ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసిన నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, పాటూరు శ్రీనివాసులు రెడ్డి

రైల్వే కోడూరు/అమరావతి(ప్రజా సీమ )



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తిరుపతి జిల్లా నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ నాయకుడు, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ పాటూరు శ్రీనివాసులు రెడ్డి సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు పాటూరు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.



## ట్రంప్ సుంకాల నిర్ణయాలపై చిక్కులు

● న్యాయస్థానాల్లో సవాల్ చేసిన 25 రాష్ట్రాలు

వాషింగ్టన్,ఆగస్ట్4(ప్రజా సీమ )

సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న నిర్ణ యం ఇప్పుడు న్యాయపరమైన చిక్కు ల్లో పడింది. భారత్‌తో సహా 60 భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన కొత్త పన్నులను సవాలు చేస్తూ..



## అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

● 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తాం

● వివిధ రంగాల్లో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తల ఆసక్తి

● ఏపీ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పోలవరం లైఫ్ లైన్

● ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశా

● కేంద్ర సహకారంతో ఎపిని ముందు నిలబెడుతున్నాం

● ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం

● వైసిపి వదిలేసిన ఉత్తరాంధ్రలో అభివృద్ధి చేసి చూపుతున్నాం

● గొడ్డలి పార్టీకి నేరాలు తప్ప అభివృద్ధి గురించి పట్టదు

● మీడియాతో సిఎం చంద్రబాబు



అమరావతి,ఆగస్ట్4(ప్రజా సీమ )

అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు వ్యాఖ్యానించారు. అమరావతి ల్యాండ్స్‌ను మానిటైజ్ చేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం ఏపీ ఆర్థిక పరిస్థితిపై సీఎం శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. అమరావతిలో వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ గత డిసెంబర్‌లో ప్రారంభించామని వెల్లడించారు. 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఏపీకి లైఫ్ లైన్ అని ఉద్ఘాటించారు. లీడర్ షిప్ అనేది ప్రతి పార్ట్‌లో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. లీడర్ బావుంటేనే అభివృద్ధి జరుగుతుందని.. బాగోపోతే విధ్వంసం జరుగుతుందని తెలిపారు. ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశానని వెల్లడిం చారు. ఎన్నడూ లేనంతగా తాను కష్టపడుతున్నానని చెప్పుకొచ్చారు. ...మిగతా 2 లో...

## చంద్రబాబుపై అక్కసుతో విషం చిమ్ముతున్న జగన్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రం సుభిక్షంగా ఉండటం ఆయనకు ఇష్టం లేదని ధ్వజమెత్తారు. మంగళవారం అమరావతిలో మంత్రి అనగాని మీడియాతో మాట్లాడారు. తాము ప్రతిపక్షంలో ఉండగా రైతులతో కలిసి పాదయాత్ర చేశామని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో విధ్వంసం తర్వాత అమరావతిలో కట్టడాలు పటిష్ఠతపై తాము రిపోర్టు తీసుకొని రెండేళ్లలో పూర్తి చేశామని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంలో ఉన్న భవనాలు అన్నీ త్వరలోనే హ్యాండ్ ఓవర్ చేస్తామని మంత్రి అనగాని చెప్పుకొచ్చారు. దయాగ్రిడ్‌ను భారతదేశంలో తొలిసారిగా ఐకానిక్ బ్రిడ్జిలో వాడామని తెలిపారు. 2015లో భోగాపురం విమానాశ్రయం బేసిక్ డాక్యుమెంట్ తయారైందని అన్నారు. ఆ తర్వాత భోగాపురంపై జగన్ అడ్డుపుల్ల వేశారని దుయ్యబట్టారు. నాడు మహిళలు అని కూడా చూడకుండా అమరావతి రైతులను హింసించారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ రిజైన్ చేయాలని వైసీపీ నేతలు అంటున్నారని.. ఆయన ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. తల్లికి వందనం, మెగా డీఎస్సీ, మెగా పీటీఎం పెట్టినందుకా లోకేశ్ రాజీనామా చేయాలని నిలదీశారు. ఆ పార్టీలో సైకిక్ ప్రాబ్లం ఉన్న నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. స్టాన్‌ఫర్డ్ పేరు పలికే అర్హత కూడా గొడ్డలి పార్టీ నేతలకు లేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. రాజధాని అమరావతిని పూర్తి చేస్తామని చెప్పి జగన్ అధికారంలోకి వచ్చాక రైతులను ఇబ్బంది పెట్టారని ఏపీ మంత్రి సవిత ఆగ్రహించారు. మంగళవారం అమరావతి నిర్మాణాలను సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. 30 వేల మంది కార్మికులతో అమరావతిలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా పనులు జరుగుతున్నాయని వివరించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జి బంగ్లా, మంత్రుల బంగ్లాలు ఇలా అన్ని రెడీ అవుతున్నాయని చెప్పుకొచ్చారు. మూడు రాజధానులు అని జగన్ చెప్పి ప్రజలను మభ్యపెట్టరని విమర్శించారు. ఇప్పుడేమో డైవర్షన్ పాలిటిక్స్‌కు వైసీపీ నేతలు దిగుతున్నారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రలో ఎయిర్‌పోర్ట్ ప్రారంభంపై కూడా గొడ్డలి పార్టీ నేతలు విషం చిమ్మారని మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులను మంత్రులు అనిగాని సత్యప్రసాద్ నారాయణ, సవితలు కలిసి మపరిశీలించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో అమరావతి నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోంది. మొదటి దశ నిర్మాణ పనులను 2028 ఆగస్టు నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు తెలిపారు. ప్రస్తుతం 30 వేల మందికిపైగా కార్మికులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత పొడవైన 210 మీటర్ల సచివాలయ భవనం, ఒకేచోట సచివాలయం, హెచ్ఓడీ టవర్లు, ప్రజలకు సమగ్ర సేవలు అందించే పరిపాలనా



కేంద్రంగా అమరావతి రూపుదిద్దుకుంటోందన్నారు. నెలపాడులోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్ల నిర్మాణం పూర్తికాగా, ఆగస్టు 15న ప్రజాప్రతినిధులకు వాటిని అందజేయనున్నారు. అలాగే సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీతో పాటు అన్ని ఐకానిక్ భవనాల నిర్మాణాన్ని 2028 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోంది. చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు, కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం కూడా వేగంగా కొనసాగుతోందని సవిత తెలిపారు.

## చర్చలకు రాకుండా మోసపూరిత వ్యవహారం...

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌ను టార్గెట్ చేసేందుకు కొత్త మార్గాలు వెతకాలని అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చి, దాని అణు కార్యక్రమాలను నిలిపివేసేలా చేయడం కోసం వినూత్న, సంప్రదాయేతర సూచనలు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దీంతో ఇప్పటి వరకు టెహ్రాన్‌పై దాడులకు వాషింగ్టన్ అమలు చేసిన వ్యూహాన్ని సెంట్రల్ కమాండ్ అధికారులు పునఃపరిశీలిస్తున్నారని సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేపడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతవారం హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ జోక్యంతో భీకర దాడుల నుంచి ట్రంప్ వెనక్కి తగ్గారు. కాగా.. అధ్యక్షుడి హెచ్చరికల కంటే ముందే అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌ను తిరిగి చర్చలకు తీసుకురావడమే లక్ష్యంగా అమెరికా కొన్ని వారాలుగా నిరంతర వైమానిక దాడులు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఒప్పందం కుదిరే సూచనలు కనిపించకపోవడంతో.. టెహ్రాన్‌ను శిక్షించడంపై అగ్రరాజ్యం ఇప్పుడు దృష్టి సారించినట్లు సమాచారం.ఒప్పందంపై తుది నిర్ణయానికి రావడానికి ఇరాన్‌కు 'చివరి అవకాశం' ఇచ్చామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో చేపట్టిన దాడులకంటే తీవ్రంగా ఇరాన్‌పై విరుచుకుపడడానికి తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కానీ యుద్ధం ముగింపునకు దౌత్య మార్గాలు అనుసరించాలని ఇరాన్‌తో సహా సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ చేసిన అభ్యర్థనల మేరకు సైనిక దాడిని నిలిపివేశామన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోకపోతే ఇక టెహ్రాన్‌ను వదిలే సమస్యే లేదన్నారు. మరోవైపు మంగళవారం తెల్లవారుజామున కువైట్, ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ఐఆర్‌జీసీ డ్రోన్ దాడులు చేపట్టింది.

## ప్రజలకు తెలిసేలా... రాష్ట్ర సమగ్ర సమాచారం

మొదటిపేజీ తరువాయి

పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. అందుకే.. మార్గదర్శి- బంగారు కుటుంబం నినాదం తీసుకొచ్చానని చంద్రబాబు వివరించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. ప్రజలకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నా.. ఇదొక చారిత్రక అంశం. ఇప్పటి వరకు ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం. ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉండేది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104, ఏపీలో తలసరి ఆదాయం రూ.93,903. ఈ పరిస్థితుల నుంచి సీఏజీఆర్ 13.5 శాతం వృద్ధి స్థాయికి చేరాం. 2019-24 మధ్య జీఎస్‌డీపీ వృద్ధిరేటు 3.18 శాతం తగ్గింది. వృద్ధిరేటు తగ్గడంతో రూ.6.94లక్షల కోట్ల నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం బాగా పనిచేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం నిదర్శనం అన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని అన్నారు. భవిష్యత్తు అనుసంధానానికి అంతర్జాతీయ గేట్‌వేగా తయారు చేశాం. రెండు తెలుగు రాష్ట్రాలు కూడా నేనే అభివృద్ధి చేశా. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశాం. పాలన బాగుంటే దాని ఫలితాలు ప్రజా జీవితంలో ప్రస్ఫుటం అవుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. బీసీ, మైనార్టీలకు పెద్ద ఎత్తున సంక్షేమ ర్యక్రమాలు అమలు చేస్తున్నాం. కేంద్రం నుంచి వచ్చే నిధులతోనూ పథకాలు కొనసాగిస్తున్నాం. రైల్వే, రహదారుల కోసం కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టాం. 97 శాతం మహిళా సంఘాలు బ్యాంకు రుణాలు వినియోగించుకుంటున్నాయి. పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చా. 23 లక్షల కోట్ల ఎంవోయూలు చేసుకున్నాం. దేశంలోనే పీపీపీ ప్రాజెక్టుల అమలులో ఏపీదే అగ్రస్థానం. ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఏఐని ఉపయోగించి మెరుగైన సేవలందించే పని పెద్ద ఎత్తున చేస్తున్నాం. గొడవలు పడితే సాధించేది ఏమీ ఉండదు. కష్టపడి పనిచేస్తే ఫలితం పదిరెట్లు ఉంటుందని సీఎం వివరించారు. 2024లో ఎవరూ ఊహించని విజయం సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రజెంటేషన్ బాధ్యత గల ప్రభుత్వం ఇచ్చే నివేదిక అని చెప్పుకొచ్చారు. సమర్థవంతంగా ప్రభుత్వాలు పనిచేసి.. గవర్నెన్స్ బాగుంటే ప్రజలపై ప్రభావం ఉంటుందన్నారు. 2024లో ఒక సైలెంట్ రివల్యూషన్ ప్రజల్లో వచ్చిందన్నారు. 1982, 1994, తాజాగా 2024లో ఇలాంటి ఫలితాలు చూశామన్నారు. 2024లో 94శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని... అది ఊహించని విప్లవమని తెలిపారు. రాష్ట్రవిభజన తరువాత ఏపీ వ్యవసాయాధారిత రాష్ట్రంగా అయిపోయిందని.. 58 శాతం ప్రజలకు 46 శాతం మాత్రమే వనరులు దక్కాయన్నారు. రెండు రాష్ట్రాలను ఉమ్మడిగా అభివృద్ధి చేశామని చెప్పారు. జగన్ హయాంలో ఏపీలో విధ్వంసం జరిగిందని.. దీనివల్ల రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం విమర్శించారు. ఎక్కడ చూసినా పాలన దెబ్బతిన్నదని... అధికారులలో కూడా నైతిక స్థైర్యం దెబ్బతిన్నట్లు తెలిపారు. ఓ వ్యక్తి డామేజ్ అయితే పర్వాలేదని.. బ్రాండ్ పోతే చాలా కష్టమన్నారు. ఆనాడు ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు. ఎన్డీఏ వచ్చాక రివైవల్, రీబిల్డ్ స్టార్ట్ చేశామని తెలిపారు. బ్రాండ్ ఆంధ్రా రివైవ్ అయితే మిగిలినవి అన్ని ఆటోమెటిగ్‌గా రివైవ్ చేయగలమని వివరించారు. విభజన తరువాత 5 ఏళ్లలో 13.5శాతం వృద్ధి సాధించినట్లు చెప్పుకొచ్చారు. ఇదే వృద్ధి కొనసాగి ఉండి ఉంటే ఏపీ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. 2023-24లో ఏపీకి జీరో డెట్ సస్టైనబిలిటీ అని నీతి అయోగ్ చెప్పిందని.. దీనికి కారణం క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పెట్టకపోవడమే అని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను మార్టిగేజ్ చేశారని.. లిక్కర్ భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారని మండిపడ్డారు. అప్పుల రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ భారీగా పెంచేశారని... దీంతో అప్పుపుట్టకపోవడంతో కేంద్ర పథకాలను డైవర్ట్ చేశారని ఆరోపించారు. రూ.48616 కోట్ల పెండింగ్ బిల్లులను రూ.29,259 కోట్లకు చెల్లించి తగ్గించగలిగామన్నారు. 86 కేందప్రాయోజిత పథకాలను రివైవ్ చేశామన్నారు. రూ.45,138 కోట్లను కేంద్ర ప్రయోజిత పథకాలు కింద ఖర్చు చేయగలిగామని తెలిపారు. స్థానిక సంస్థలకు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు వచ్చినా వాటిని మళ్లించారని.. వాటిని కూడా సరిచేసినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకూ రూ.49,401కోట్లు సంక్షేమంపై ఖర్చు చేశామన్నారు. మెగా డీఎస్సీ విషయంలో కోడిగుడ్లపై ఈకలు పీకుతున్నారంటూ మండిపడ్డారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించామన్నారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ట్రంప్ సుంకాల నిర్ణయాలపై చిక్కులు

మొదటిపేజీ తరువాయి

అమెరికాలోని 25 డెమోక్రటిక్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ ప్రభుత్వం తమ చట్టబద్ధమైన పరిమితులను దాటి వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ దావా వేశాయి. న్యూయార్క్‌లోని 'యుఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్'లో 25 రాష్ట్రాల కూటమి ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. వెట్టి చాకిరీ ద్వారా తయారుచేసిన వస్తువుల దిగుమతులపై సరైన నిషేధం అమలు చేయడం లేదనే ఆరోపణలతో గత నెలలో ట్రంప్ ప్రభుత్వం సుంకాలను విధించింది. భారత్ సహా దాదాపు 60 భాగస్వామ్య దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం నుంచి 12.5 శాతం వరకు కొత్త సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సుంకాల వల్ల వినియోగదారులు, వ్యాపారాలపై భారం పడుతుందన్న 25 రాష్ట్రాలు ఇప్పుడు కోర్టును ఆశ్రయించాయి. ఇంతకుముందు కూడా ట్రంప్ విధించిన అనేక సుంకాల నిర్ణయాలు అమెరికా కోర్టులలో చట్టపరమైన చిక్కులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్‌లపై నమోదైన కేసు ట్రంప్ వాణిజ్య విధానాలకు మరో పెద్ద పరీక్షగా మారనుంది.ప్రారంభంలో భారత్‌పై 12.5 శాతం టారిఫ్ విధించాలని ప్రతిపాదించినప్పటికీ.. వెట్టి చాకిరీ నిరోధక చట్టాల అమలును భారత్ వేగవంతం చేయడంతో ఈ పన్నును 10 శాతానికి తగ్గించారు. చమురు, సహజ వాయువు, ఎరువుల దిగుమతులకు, అలాగే యూఎస్-మెక్సికో-కెనడా వాణిజ్య ఒప్పందం పరిధిలోకి వచ్చే వస్తువులకు ఈ పన్నుల నుంచి మినహాయింపు ఇచ్చారు

## ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

మొదటిపేజీ తరువాయి

ఒక ఎమ్మెల్యే సీటు కంటే, దేశంలో కొద్దినెలలుగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రభావం ఓటర్లమీద ఏ స్థాయిలో ఉన్నదో, బిహార్ ఓటర్లు ప్రత్యామ్నాయం గురించి చూస్తున్నదీ లేనిదీ తేల్చుకోవాలనుకొని ఉంటారు. అగ్రకులాలతో పాటు, యాదవులు, ముస్లింలు, దళితులు, ఎంబీసీ, ఈబీసీ ఓటర్లు సైతం ప్రశాంత్‌కిశోర్‌కు ఓటుచేయడం వల్లనే 20వేల మెజారిటీ సాధ్యపడిందని విశ్లేషకుల అభిప్రాయం. సర్వసాధారణంగా ఉపఎన్నికల్లో అధికారపార్టీయే విజయాలు సాధిస్తుంది. కానీ, బిహార్ పరిస్థితి వేరు. శాసనసభ ఎన్నికల పోరుకు సారథ్యం వహించి, కూటమిని గెలిపించి, అనేక నాటకీయ పరిణామాల మధ్య అనతికాలంలోనే నితీశ్‌కుమార్ తప్పుకున్నారు. అనూహ్యంగా తెరమీదకు వచ్చిన తొలి బీజేపీ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి మీద రాష్ట్ర ప్రజల తొలి తీర్పు ఇది అని పీకే పార్టీ ఆరోపిస్తోంది. బిహార్‌తో పాటు, తన ఏలుబడిలో ఉన్న మధ్యప్రదేశ్‌లోనూ మరో స్థానాన్ని కోల్పోయిన బీజేపీకి, మోదీ స్వరాష్ట్రం గుజరాత్ ఒక్కటే ఉపశమనాన్ని ఇచ్చింది. ఇదంతా ఒక్ ఎత్తయితే బీహార్‌లో ప్రశాంత్ కిశోర్ రాజకీయ ప్రస్థానానికి పునాది పడిందని చెప్పుకోవాలి. ఈ ఒక్కసీటుతో పికె ఇక దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. బిజెపి, ఆర్జెడి, నితీశ్ పార్టీలో ఉన్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మలచుకునే సత్తా పికెకు ఉంది. రానున్న రోజుల్లో అక్కడ పికె ప్రభావం పెరిగినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు.

## అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

మొదటిపేజీ తరువాయి

వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థను కేంద్రం సాయంతో బతికించుకోగలిగామని ఉద్ఘాటించారు. ప్రజలు 2024లో ఇచ్చిన విజ్ డమ్ ఆంధ్రప్రదేశ్‌కు బ్రహ్మాస్త్రంగా మారిందని తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఏపీ అభివృద్ధికి అన్నివిధాలా సహకరించారని.. ప్రజలు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. హెచ్‌ఆర్ వ్యయం నేటికి 98 శాతం అయిందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని గణాంకాల గురించి అధికారులకు సీఎం వివరించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను తాను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. సూర్యలంక గోవాకంటే మంచి టూరిజం ప్రాంతంగా మారుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లే.. రాయలసీమ రాయల్‌గా మారుతుందని ఆకాంక్షించారు. ఇండియా ఎమర్జింగ్ నాలెడ్జ్ , సిమెంట్, స్టీల్, స్పేస్ సిటీ, డ్రోన్‌ల వంటి వాటిపై దృష్టిపెట్టామని వెల్లడించారు. స్వర్ణగిరి అశోకాకు 4వ రాజధానిగా పనిచేసిందని తెలిపారు. ఇప్పుడు జొన్నగిరిని స్వర్ణగిరిగా మార్చామని తెలిపారు. గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. దీనికోసం ప్రభుత్వ - ప్రైవేటు సపోర్టుతో లక్ష కోట్లకోసం ప్లాన్ చేస్తున్నామని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కాకుండా.. ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని మానిటర్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పీపీపీ ఒక రియాలిటీ అని.. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక్కడ పీపీపీ వద్దంటారని... భోగాపురం విమానాశ్రయం మాత్రం తమది అని వైసీపీ నేతలు చెబుతారన్నారు. భోగాపురం పీపీపీలో నిర్మించలేదా..? అని ప్రశ్నించారు. స్వయం బ్రాండ్ ద్వారా 60 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా దీనిని ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఎస్‌హెచ్‌జీ డిజిటలైజేషన్ పూర్తి అయిపోయిందని తెలిపారు. భారతదేశానికి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. జేగురుపాడు ప్రాజెక్టు లీజు పూర్తి అవడంతో ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారని తెలిపారు. నెల్లూరు, తిరుపతి గో÷-డలెన్ క్వార్డర్లేటర్ విధానంలో పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేశామని వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయం నుంచి హైదరాబాద్, చిత్తూరు, చెన్నై కనెక్టింగ్ సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు. పీ3 దేశానికి సంపద తెచ్చిందని.. ఇప్పుడు తాము పీ4 అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పీ4 కింద 2లక్షల 40వేల మందికి హ్యాండ్ హోల్డింగ్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇది గేమ్‌ఛేంజర్ అవుతుందని తెలిపారు. తద్వారా హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాకారమవుతుందని ఉద్ఘాటించారు. వేల్ఫేర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చి వారికి ఎంపవర్‌మెంట్‌కు ఉపయోగిస్తున్నామని వివరించారు. వారి పిల్లలను ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బీసీలకు 118లక్షల లబ్దిదారులకు న్యాయం చేశామని స్పష్టం చేశారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయంపుల్లో ప్రాధాన్యం కల్పించామని చెప్పుకొచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్‌లు డిఫెక్ట్ అయ్యాయని పేర్కొన్నారు. ఏపీకి 34శాతం ఆదాయం వ్యవసాయం నుంచి వస్తోందని.. లైవ్ స్టాక్, ఆక్వా నుంచి ఆదాయం వస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్యాడీ నుంచి వచ్చే ఆదాయం తక్కువ అని చెప్పుకొచ్చారు. అవసరమైన చోట ప్రకృతి సేద్యానికి వెళ్లాలని చెబుతున్నామని అన్నారు. 20 లక్షల ఎకరాలు న్యాచురల్ ఫార్మింగ్ కింద మనం చేస్తున్నామని వివరించారు. దీనికి సంబంధించి అవార్డు కూడా వచ్చిందని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఎక్కడా సరైన నాయకత్వం లేదని.. కేవలం ఇండియాలోనే మాత్రమే ఉందని తెలిపారు. ఎల్‌నినో లాంటివి వచ్చినా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కాదని వైసీపీ హయాంలో వదిలేశారని.. కానీ అక్కడే అభివృద్ధి చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. కొందరు డేటాసెంటర్ గురించి తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పీపీపీ మోడ్‌లో ఆయా ప్రాజెక్టులు నిర్మిస్తే వద్దని చెబితే ఎలా అని ప్రశ్నించారు. విదేశాల్లో సాంకేతికతకు ఆయువుపట్టు లాంటి వ్యాలీలు వస్తుంటే ఎందుకు ఇండియాలో రాకూడదని ప్రశ్నించారు. వేల్ఫేర్ ఇవ్వాలనే వారు అభివృద్ధి గురించి పట్టించుకోవాలని.. ప్రజలు కూడా ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఏంటో కూడా ఆలోచించాలని అన్నారు. ప్రతిసంవత్సరం ఇలా ప్రజల ముందు ఉంచుతానని అన్నారు. దీనిపై చర్చ జరగాలని తెలిపారు. ప్రతి ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందనేది టైం లైన్ పెట్టి చెబుతామని స్పష్టం చేశారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో 49 ప్రాజెక్టుల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడి పెడితే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఇండియాలో అత్యంత వేగంగా విశాఖపట్నం అభివృద్ధి చెందుతుందని వివరించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై.. సీఎం చంద్రబాబు పరోక్షంగా సెటైర్లు వేశారు. గొడ్డలి పార్టీకి నేరాలు చేయడం అలవాటైందని ఎద్దేవా చేశారు. సీసీటీవీ ఫుటేజ్ సమీపంలో నేరాలు చేసి గొడ్డలి పార్టీ నేతలు దొరికి పోతున్నారని వ్యగ్యంగా మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు చివరకు ఆర్టీజీఎస్‌ను కూడా సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. వ్యవస్థలు అన్నింటిని సర్వనాశనం చేశారని ఆగ్రహించారు. డెఫిసిట్ ÷నాన్స్‌ను కూడా 2026 వరకు వాడాల్సిన మొత్తాన్ని 2024లోనే వైసీపీ హయాంలో వాడారని మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు చేస్తున్న నేరాలను తాము అడ్డుకుంటున్నామని.. వారి అరాచకాలను సాగనీవబోమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు. సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు. వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్-2, మణుగూరు బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కొత్త బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణికి కొత్త ఆశలు వస్తాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సింగరేణిని దోచుకున్నాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

ప్రజాసీమ

# సంపాదకీయం

## బిజెపి ఆత్మపరిశీలనకు ఇదే సమయం !

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మేల్కోవాల్సిన సమయం వచ్చింది. ఇక్కడ బిజెపి అంటే మోడీ, అమిత్ షా మాత్రమే అని చెప్పుకోవాలి. ఎందుకంటే అధకారంలోనూ, పార్టీలోనూ ఈ ఇద్దరిదే పెత్తనం కనుక వీరిద్దరు మేల్కొంటే బిజెపి మేల్కొన్నట్లుగానే చూడాలి. ఎందుకంటే బిజెపి పాలనలో ప్రజల పట్ల మెల్లగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. వీటిని ఆ ఇద్దరు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ఉప ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో బిజెపి కేవలం గుజరాత్‌లో ఒక్కసీటు మాత్రమే గెల్చుకోలిగింది. బీహార్, మధ్యప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నా, అక్కడ గెలవలేదు. సాధారణంగా అధికారంలో ఉన్నచోట ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుస్తారు. కానీ అనూహ్యంగా బిజెపి పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబర్చారు. మొన్నటికి మొన్న నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు గళమెత్తారు. విద్యార్థుల పార్లమెంటు ముట్టడి గర్జనకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే చేయక తప్పని పరిస్థితి వచ్చింది. ఇది తమ ఎత్తుగడే అని బిజెపి నేతలు సమర్థించుకున్నా అంతిమంగా విజయం విద్యార్థుల వైపే ఉంది. తాము ఎన్నుకున్న ప్రభుత్వాలే తమ భవిష్యత్తును నట్టేట ముంచుతుంటే ఓపిక, సహనం నశించి తీవ్రమైన ఆవేదన, ఆవేశం, ఆక్రోశంతో యువత రగిలి చేసిన పోరాటంగా దీనిని చూడాలి. ప్రారంభంలో విద్యార్థుల పోరాటాన్ని బేఖాతరు చేసిన ప్రధాన మీడియా చానెళ్లు కూడా తదనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో మేల్కొన్నాయి. వారి పోరాటాన్ని గుర్తించక తప్పలేదు. ఈ పోరాటం వెనక ఎవరు ఉన్నారన్నది తెలుసుకుంటూనే, విద్యార్థుల్లో ముఖ్యంగా యువతలో నిద్రాణంగా ఉన్న ఆక్రోశాన్ని కూడా గుర్తించాలి. అందుకే బిజెపి నేతలు విదేశీ హస్తం ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవడం ఒక ఎత్తయితే..యువతలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆందోళనలను కూడా గుర్తించాలి. విద్యార్థులు చేసిన ఏ ఉద్యమం కూడా విఫలమైనట్టు ప్రపంచ చరిత్రలో లేదు. అది వివిధ దేశాల స్వాతంత్ర్య ఉద్యమాల నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు ఇప్పుడు కాక్రోచ్‌ల ఉద్యమం వరకు రుజువైంది. విద్యార్థులు, యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలూ, పార్టీలూ మనుగడ సాగించలేవు. ఎంతటి బలమైన నియంతృత్వ ప్రభుత్వమైనా విద్యార్థుల పోరాటానికి తారుమారైన చరిత్ర ఉంది. విద్యార్థులే కదా అని అలుసుగా తీసుకుంటే అధికారం గల్లంతవుతుంది. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, ఇతర ఆఫ్రికా దేశాల్లో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను చూసిన తరవాత మనం కూడా జాగ్రత్త పడాలి. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో భవిష్యత్తులో రాకుండా ఉండాలంటే సమస్యలను పక్షపాత ధోరణితో సాగదీయకుండా పాలకులు, ప్రభుత్వాలు పరిష్కరించాలి. అధికారం శాశ్వతం అనుకుంటే... వారి రాజకీయ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర స్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయంగా అణచివేయబడ్డ అనేక సామాజిక వర్గాల నుంచి ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తించాలి. ఇకపోతే ఇదొక్కటే అనుకుంటే పొరపాటు. ఎన్నికల్లో కూడా ప్రజలు మెల్లగా మోడీ పాలనపై వ్యతిరేకత వ్యక్త పరుస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 242 సీట్లకు పరిమితం చేశారు. ఇదే మొదటి హెచ్చరిక. ఇక ఇప్పుడు తాజా ఉప ఎన్నికల ఫలితాలు మరో హెచ్చరికగా చూడాలి. చాపకింద నీరులా ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గుర్తించాలి. పాలనలో మూస పద్దతి నుంచి బయటపడాలి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పన్నులు వంటివి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఆస్పత్రులు, విద్యారంగం మరీ దిగజారి పోతున్నాయి. సమాజంలో ప్రతి ఒక్క రంగం జనాలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నాయి. వీటిని తక్షణం సమీక్షించుకోక పోతే ఇది పెను ఉప్పెనలా విరుచుకు పడడం ఖాయం. ఎందుకంటే ఉప ఎన్నికలు, విద్యార్థుల ఆందోళనలను బిజెపి నేతలు సీరియస్‌గా తీసుకుని సమీక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఇది. బిహార్‌లోని బాంకీపూర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విజయం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ఉప ఎన్నికలో ఆయన నీరజ్‌కుమార్ సిన్హా అనే బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించి ఉండవచ్చు. కానీ, నిజానికి ఆయన ఓడించింది బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌నే అని గుర్తించాలి. ఒక్క నితిన్‌నే కాదు మోడీ, అమిత్ షాలను అని కూడా గుర్తించాలి. పదిహేనేళ్ళ క్రితం వరకూ పాట్నా వెస్ట్‌గా ఉన్న ఈ అర్బన్ అసెంబ్లీ స్థానాన్ని వరుసగా ఐదుసార్లు ఘనంగా నెగ్గుకొచ్చిన నితిన్ నబీన్ రాజ్యసభకు తరలడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయ్యింది. దీనికితోడు, బీజేపీ అధ్యక్షుడి కంటే ముందు ఆయన తండ్రి కిశోర్ ప్రసాద్‌సిన్హా సైతం ఏకబిగిన పలుమార్లు గెలుచుకున్నస్థానం కావడంతో ఈ శాసనసభ ఉపఎన్నిక ఫలితం యావత్ దేశాన్ని ఆకర్షించింది. బిహార్‌లో సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని తొలి బీజేపీ ప్రభుత్వానికి ఎదురైన తొలి ఎన్నికల పరీక్ష ఇది. కాయస్థ, భూమిహార్, రాజ్‌పుట్ ఇత్యాది అగ్రకులాల సంఖ్యాబలం గణనీయంగా ఉన్న ఈ స్థానం చేజారిపోవడం కచ్చితంగా ఆ పార్టీ పెద్దలకు ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఎన్నికల్లో ఆర్జేడీ అభ్యర్థిపై నితిన్ నబీన్ యాభైవేల మెజారిటీతో గెలిచారన్నది దృష్టిలో ఉంచుకుంటే ఇప్పటి పరాజయం తీవ్రత అర్థమవుతుంది. నీట్ పరీక్షలో అవకతవకలు, పిల్లల ఆత్మహత్యలు, ఉధృతంగా సాగిన జెన్‌జీ ఉద్యమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల లేమి వంటివి ఈ ఫలితాలను ప్రభావితం చేశాయని చెప్పకతప్పదు. బీజేపీకి గుణపాఠం నేర్పాలన్న లక్ష్యంతో యువతతో పాటు, వారి మనోభావాలకు అనుగుణంగా మధ్యవయసువారు, వృద్ధులు కూడా ఓట్లేశారని, అన్ని కులాలవారు, రంగాలవారు ఏకరీతిన నడిచారని విశ్లేషణలు చెబుతున్నాయి. దేశంలో ప్రతిపక్షపార్టీలు బలహీనంగా ఉండవచ్చు, కానీ, ప్రతిపక్ష స్థానం మాత్రం బలంగానే ఉంది అంటూ పీకే చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఇవి కొన్ని హెచ్చరికలు మాత్రమే. అలాగే ఆత్మపరిశీలన చేసుకోవడానికి వచ్చిన అవకాశంగా బిజెపిలోని మిత్రద్వయం గుర్తించాల్సన సమయమిది. దేశంలో పాలన బాగుందని తమకు తాము భుజాలు ఎగరేసుకుంటే సరికాదు. ప్రజలు ఏమనుకుంటున్నారో అన్నది తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా విద్యార్థుల కోణంలో విద్యారంగంలో గణనీయమైన మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి, ఉద్యోగ రంగాల్లో మార్పులను తీసుకుని రావాలి. యువత వీటికోసం ఎదురు చూస్తోంది. పన్నులు, ధరలు, విద్యారంగ దోపిడీ, వైద్యరంగంలో దోపిడీ గురించి సామాన్య ప్రజలు సైతం ఆగ్రహంగా ఉన్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించగలిగినవే. రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులతో ప్రజలకు పాలనను చేరువ చేయగలిగే సమర్థతను ప్రదర్శించగలిగిన్పుడే బిజెపి మనుగడ కొనసాగుతుంది.

# చిట్వేలి లో తమ్ముళ్ల చిటపట...




**రోజుకో వివాదంతో ఎత్తుకు పైఎత్తులు,,,**
**పార్టీ ఎలా పోయినా పర్వాలేదు**
**వ్యక్తిగత ఈ గోలే ముఖ్యం,,,**
**అధికారపక్షం విపక్షంలా**
**ద్విపాత్రాభినయం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు,,**
**ఇలాగైతే ఎలా అంటున్న కార్యకర్తలు,,,**



చిట్వేలి (ప్రజాసీమ);

ఎక్కడైనా అధికారపక్షం ప్రతిపక్షం పై పోరాడాలి లేదా ప్రతిపక్షం అధికారపక్షంపై పోరాడు కానీ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలో ప్రతిపక్ష వైసిపికి ఆ అవకాశం ఇవ్వకుండా అధికారపక్షం ప్రతిపక్ష పాత్రలను తెలుగు తమ్ముళ్ల పోషిస్తూ రోజుకో వివాదం ముందుకు తెచ్చుకొని చిట్వేలి మండల తెలుగు తమ్ముళు ఒకరి మీద ఒకరు చిటపటలాడుతున్నారు. ఇటీవల కాలంలో రైల్వే కోడూరు నియోజకవర్గం లోని అన్ని మండలాల కంటే చిట్వేలి మండలంలో ఈ వ్యవహారాలు ఎక్కువయ్యాయి. గతంలో ఇన్చార్జి వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం, మొన్నటికి మొన్న ఇసుక లారీలను అడ్డుకోవడం, నిన్నటికి నిన్న చెరువులో చేపలు పట్టే విషయంలో వివాదాలు రావడం ఇలా ఒకటేమిటి అవకాశం దొరికిన ప్రతి సందర్భంలోనూ పార్టీలో ఉన్న తమ ప్రత్యర్థులను ఇరుకును పెట్టేందుకు ఒకరిపై ఒకరు ఎత్తుకుపోయేత్తులు వేగంగానే కదుపుతున్నారు. అయితే ఈ వ్యవహారం ప్రతిపక్ష పార్టీ వైఎస్సార్సీపీకి ఆయుధంగా మారే అవకాశాలు ఉండడంతో కార్యకర్తలు కూడా టిడిపిలో జరుగుతున్న వ్యవహారాలను చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చిట్వేలి టిడిపిలో ఏం జరుగుతుంది?**

చిట్వేలి మండల టిడిపిలో రైల్వే కోడూరు ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి వర్గం, విశ్వనాథ్ నాయుడు వర్గం పోరు రోజురోజుకు ఉధృతం అవుతుంది. ఇటీవల కాలంలో టిడిపి మండల అధ్యక్షునిగా విశ్వనాథ నాయుడు వర్గానికి చెందిన నాగార్జున నాయుడు ఎంపికవ్వడం తో ఎవరి దారిన వారు కార్యక్రమాలు నిర్వహించుకుంటూ, ఎవరికి వారు పార్టీ పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. అయితే సందు దొరికితే మాత్రం ఒకరిని ఇరికిచ్చేందుకు మరొకరు చేస్తున్న కార్యక్రమాలు చూస్తుంటే వీళ్ళు వీళ్ళు కొట్టుకొని వైసీపీకి కష్టపడకుండా చిట్వేలి మండలాన్ని కట్టబెట్టేలా ఉన్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి తప్పు ఎక్కడ జరుగుతుందో తెలుసుకొని చక్కదిద్దాల్సిన అధిష్టానం పెద్దలు కూడా వాళ్లు వాళ్లు కొట్టుకుంటారు గెలిచినోడు మన దగ్గరకు వచ్చారు అప్పుడు చూద్దాంలే అన్నట్టు వ్యవహరిస్తుండడంతో ప్రస్తుతం చిట్వేలి మండలంలో సైకిల్ కు ఉన్న రెండు చక్రాలు ముందు ఒకటి వెనకొకటిలా కాకుండా దూరమై సైకిల్ సవారినే ప్రశ్నార్థకంగా మార్చేసే పరిస్థితి నెలకొంది. మరి చూడాలి తెలుగు తమ్ముళ్ల చిటపటలు స్థానికంలోపైన తగ్గుతాయో లేక మరింత ముదురుతాయో!

# కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ జన్మదినోత్సవం.

## తాడేపల్లిగూడెం పట్టణంలోబిజెపి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సేవ కార్యక్రమాలు.

(ప్రజాసీమ);

పార్లమెంటరీ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నకేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ బిజెపి కార్యకర్తలకు ఆదర్శనీయులని నాయకులు పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా నియోజకవర్గశీ లోని ఎమ్మెల్యేలకు చేయూతనిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ కేంద్రమంత్రి అంటే ఈ విధంగా పని చేయాలన్న రీతిలో ప్రజల మన్ననలను అందుకుంటున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగేశ్వరావు ప్రశంసించారు. ఆయన మరి ఎన్నో ఉన్నత పదవులు సాధించి రాష్ట్రానికి నియోజకవర్గానికి ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు మాట్లాడుతూ ప్రజలు నాయకుల అంచనాల మించి నియోజకవర్గ అభివృద్ధిలో కేంద్ర మంత్రి పోతున్నారని పేర్కొన్నారు. మరిన్ని ఉన్నత పదవులు సాధించి తమ సేవలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అతని అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుంచి నిబద్ధత తో కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన శ్రీనివాస్ వర్మ అభివృద్ధికి మారుపేరుగా నిలిచారని ప్రశంసించారు. ఆయన మరింత ఉన్న స్థాయికి ఎదిగి సేవలందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు చిట్యాల రాంబాబు, కావ్యరెడ్డి, ముత్యాలమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు రామగాని సత్యనారాయణ,ఓ బిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారిశెట్టి నరసింహ మూర్తి, అచ్యుత దుర్గాప్రసాద్ ,ఉప్పులూరి మధు,జన్మదినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణంలో ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక డిఎస్ చెరువు సమీపంలోని శ్రీనివాస రామాలయంలో బిజెపి పట్టణ దువ్వా శ్రీను ఆధ్వర్యంలో శ్రీనివాస్ వర్మ పేరిట ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు..మహిళా మోర్చా ఆధ్వర్యంలో.:మహిళా మోర్చా పట్టణ కమిటీ అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక గాయత్రీదేవి ఆలయంలో కేంద్ర మంత్రి భూపాతిరాజు శ్రీనివాస వర్మ జన్మదినోత్సవం సందర్బంగా ప్రత్యేక పూజలు



నిర్వహించారు. మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సన్నిధి నాగదుర్గ, పట్టణ కార్యదర్శి కసిరెడ్డి నాగదుర్గ, బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. మహిళా కళాశాల లో మొక్కలు నాటిన నేతలు: స్థానిక బి వి కె మహిళా కళాశాల ప్రాంగణం లో బిజెపి నాయకులు ఫలసాయమిచ్చే మొక్కలను నాటారు. మామిడి, పనస, బత్తాయి, సపోటా వంటి మొక్కలను యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు పైడికొండల, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, పట్టణ మాజీ అధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు అడపా రమేష్,ప్రధాన కార్యదర్శి కావ్య రెడ్డి,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సూర్య కుమారి చేకూరి బంగారాజు మహిళా మోర్చా అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి, పట్టణ కార్యదర్శి కసిరెడ్డి నాగదుర్గ నవీనకు మార్,కళాశాల ప్రిన్సిపాల్ గణపతి రామ్,గంట వెంకట లక్ష్మి,కార్యకర్తలు పాల్గొన్నారు.చీరలు పంచిన బిజెపి నేతలు : కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ జన్మదినోత్సవ సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా బిజెపి నాయకులు ముప్పిడి సురేష్ రెడ్డి తదితరులు స్థానిక దొమ్మర్ల కాలనీలో పేద మహిళలకు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. బిజెపి నాయకులు మహిళా మోర్చ నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాతయింజరం గ్రామదేవత

## ముత్యాలమ్మకు ఆషాఢం సారె

(ప్రజాసీమ);

ఐ పోలవరం మండలం పాతయింజరం గ్రామంలో వేంచేసియున్న గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ తల్లికి గ్రామ వికాస్ సంస్థ ఆధ్వర్యంలో ఆషాడం సారె సమర్పణ కార్యక్రమాన్ని గ్రామస్థులు మాతృమూర్తులు ఆడపడుచులుఘనంగా నిర్వహించారు .ముందుగా శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయం నుండి సారెలతో గ్రామోత్సవంగా భగవన్నామ స్మరణతో బయలుదేరి అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించి అమ్మవారి కి పూలు పండ్లు చలివిడి పానకాలు స్వీట్లు చీరా జాకెట్ గాజులు పసుపు కుంకుమ సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మ ప్రచారకులు బి కనకారావు పూజా కార్యక్రమాలు చేయించగా గ్రామ వికాస్ జిల్లా కార్యకర్త బి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ గ్రామంలో ఆలయ కేంద్రంగా వివిధ కార్యక్రమాలు



జరుపుకోవడం సత్సంగాలు జరుపుకోవడం ద్వారానే మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు కోగలమని హితవుపలికారు. ధార్మిక వేత్త డా. రామకృష్ణారావు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో అమ్మవారికి సారె సమర్పణలాంటి కార్యక్రమాల వలన హిందూ సంఘటన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి వెంకటేశ్వరరావు కె శ్రీనివాసరావు బి వరలక్ష్మి బి గాయత్రి టి సుగుణ కుమారి పి సీతారామ వరప్రసాద్ సిహెచ్ వెంకట లక్ష్మి పి హేమ ఓ శ్రీనివాస్ పాలెపు భవాణీ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# నీటి ఎద్దడి ప్రాంతాల్లో జల్ జీవన్ పనులు వేగవంతం చేయాలి: పవన్ కళ్యాణ్





**- ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ పనులపై సమీక్ష**

**- రూ.3,050 కోట్ల అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ పనులు పురోగతిలో**

**- తీరప్రాంత గ్రామాలకు శాశ్వత తాగునీటి భద్రతే లక్ష్యం**

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో అమలు చేస్తున్న అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పురోగతిపై ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు. తీరప్రాంత గ్రామాలకు శాశ్వత తాగునీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు 33 లక్షల మందికి స్వచ్ఛమైన తాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు కింద ఇంటేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లు, పైప్‌లైన్ నిర్మాణం వంటి కీలక పనుల పురోగతిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షించిన పవన్ కళ్యాణ్, నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారుల వివరాల ప్రకారం, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రూ.1,650 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ద్వారా 10 నియోజకవర్గాల పరిధిలో సుమారు 20 లక్షల మందికి తాగునీరు అందించనున్నారు. ఇప్పటికే 182 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం పూర్తికాగా, ఇంటేక్ వెల్స్, యాక్సెస్ బ్రిడ్జిలు, 111 ఎంఎల్‌డీ, 75 ఎంఎల్‌డీ సామర్థ్యాల నీటి శుద్ధి కేంద్రాల పనులు కొనసాగుతున్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.1,400 కోట్లతో చేపట్టిన మరో ప్రాజెక్టు ద్వారా సుమారు 13.5 లక్షల మందికి తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. ఈ ప్రాజెక్టులో కూడా ఇంటేక్ వెల్, యాక్సెస్ బ్రిడ్జి, 155 ఎంఎల్‌డీ సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రెండు ప్రాజెక్టుల కింద కలిపి 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిందని అధికారులు వెల్లడించారు. పనుల కోసం ఇతర శాఖల అనుమతులు పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని, ఆర్‌అండ్‌బీ, జాతీయ రహదారుల అథారిటీ, పంచాయతీరాజ్, అటవీ శాఖలతో సమన్వయం పెంచాలని పవన్ కళ్యాణ్ సూచించారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ల ద్వారా పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యత తనిఖీలు నిర్వహిస్తానని పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌తో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు ఊతం

**- రాజ్యసభలో సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం వివరణ**

కాకినాడ జిల్లా(ప్రజా సీమ )

న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్‌లో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల (పీఎస్‌పీలు) అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. గ్రీన్ ఎనర్జీ కారిడార్ (జీఈసీ) రెండో దశలో ఈ ప్రాజెక్టులను అనుసంధానం చేసే ప్రతిపాదనలు ఏపీతో పాటు పలు రాష్ట్రాల నుంచి అందినట్లు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ వెల్లడించింది. రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ ఎస్సో నాయక్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. రాష్ట్ర విద్యుత్ ప్రసార వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఏపీ ట్రాన్స్‌కో గ్రీన్ ఎనర్జీ కారిడార్ రెండో దశలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను అనుసంధానం చేయాలని ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ రెండో దశను రూ.11,500 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇందులో కేంద్ర ఆర్థిక సహాయంతో పాటు రాష్ట్ర భాగస్వామ్య నిధులు కూడా వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల అమలును వేగవంతం చేసేందుకు పర్యావరణ, అటవీ అనుమతుల ప్రక్రియలను సులభతరం చేయడంతో పాటు తవ్వకాల అనంతరం పునర్వనీకరణ మార్గదర్శకాలు, పరిశోధనాత్మక డ్రిల్లింగ్‌కు అనుమతులు వంటి పలు సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్ ప్రసార వ్యవస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.



# కాకినాడ - జోధ్‌పూర్ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు ఏర్పాటు చేయండి

**కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి**

కాకినాడజిల్లా (ప్రజా సీమ )

ప్రజల చిరకాల కోరికను నెరవేర్చే దిశగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కీలక చర్యలు చేపట్టారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో ఇటీవల కేంద్ర రైల్వే శాఖ కాకినాడ నుండి పలు ముఖ్య నగరాలకు కొత్త రైళ్లు ఏర్పాటు చేయడంతో పాటు అనేక ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ రైళ్లు గా మార్చింది, తాజాగా జిల్లా కేంద్రం కాకినాడ టౌన్ నుండి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వరకు కొత్త వారాంత ఎక్స్‌ప్రెస్ రైలును ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవకు విజ్ఞప్తి చేశారు, ఈ మేరకు ఆయన మంగళవారం కేంద్రమంత్రికి లేఖ రాశారు. జిల్లా ప్రజల డిమాండ్ మేరకు ఇప్పటికే ప్రవేశపెట్టిన కాకినాడ టౌన్--హిసార్ వారాంత ఎక్స్‌ప్రెస్ రైలు వల్ల ఉత్తర భారతదేశంతో రైల్వే అనుసంధానం మెరుగుపడిందని, ఇందుకు కేంద్ర రైల్వే శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ప్రస్తుతం నడుస్తున్న ఒక్క వారాంత రైలు పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలను తీర్చలేకపోతోందన్నారు. ప్రస్తుతం హిసార్ ఎక్స్‌ప్రెస్ ప్రధానంగా జైపూర్ మార్గంలో ప్రయాణిస్తోందని, జోధ్‌పూర్, జైసల్మేర్, బార్మేర్, పాలి, జాలోర్, భగత్ కి కోఠి వంటి పశ్చిమ రాజస్థాన్ ప్రాంతాలకు నేరుగా అనుసంధానం లేదని తెలిపారు. దీంతో ప్రయాణికులు జోదపూర్ కు చేరుకోవాలంటే జైపూర్, ఢిల్లీ, అహ్మదాబాద్ వంటి జంక్షన్లలో రైళ్లు మార్చుకోవాల్సి వస్తోందని, దీనివల్ల సమయం, ఖర్చు, అసౌకర్యం పెరుగుతున్నాయని వివరించారు. జోధ్‌పూర్ ఉత్తర--పశ్చిమ భారతదేశంలోని ప్రధాన రైల్వే జంక్షన్ కావడంతో అక్కడికి నేరుగా రైలు ఏర్పాటు చేయడం ద్వారా పశ్చిమ రాజస్థాన్ ప్రాంతాలకు సులభమైన రవాణా సౌకర్యం లభిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదిత రైలు ద్వారా కాకినాడ జిల్లాతో పాటు కోనసీమ, ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదించాలని కేంద్ర రైల్వే మంత్రిని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు.



# నిరుద్యోగుల,యువతపై దాడులకు ప్రభుత్వం స్పందించదా...?

**- యువత సమస్యలపై ఉపముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ డిమాండ్**

మదనపల్లె (ప్రజా సీమ)

: 2024లో ఎన్నికలలో కూటమికి ఓట్లు వేసి,మీరు ఉప ముఖ్యమంత్రి కావడానికి వెన్నంటి నిలిచిన యవత,నిరుద్యోగుల ఆవేదన మీకు పట్టాదా పవన్ కళ్యాణ్ అంటూ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ప్రశ్నించారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణం,స్థానిక ఇందిరా నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్.రెడ్డి సాహెబ్ తోపాటు అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు ఈశ్వరయ్య,మహమ్మద్ అలీ,హబీబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ యువత ఆశయాలను విస్మరించి,బిజెపి,నరేంద్ర మోదీకి భజన చేస్తున్నారని విమర్శించారు. 23 రోజులు పాటు యువత నిరసనలు వ్యక్తం చేసిన ఏరోజైన వారి సమస్యలు తెలుసుకోవడానికి ప్రయత్నం చేశారా అని సూటిగా ప్రశ్నించారు. నీట్ పేపర్ లీకేజీపైన కలత చెందిన విద్యార్థులు 22 మంది తనువు చాలించినప్పుడే ఎందుకు స్పందించ లేదన్నారు. నిరుద్యోగ యువత తలపెట్టిన నిరసనలో రక్తగాయాల అయ్యేలా దాడులు చేస్తే ఒకమాట కూడా మాట్లాడని పవన్ కళ్యాణ్,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని తిట్టారని ఏడుపు వచ్చిందని బహిరంగ సభలో చెప్పడం యువత,నిరుద్యోగులపై ఆయన వైఖరి ఏమిటో స్పష్ట మైందని విమర్శలు గుప్పించారు. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టక ముందు,పార్టీ పెట్టిన తరువాత చేగువేర తనకు ఆదర్శం,ఆయన భావజాలం అంటూ చెప్పిన మాటలను



నిలబెట్టుకొని యువత,నిరుద్యోగులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. గత 12 ఏళ్లలో 152 సార్లు పేపర్ లీక్ అయితే ఇటీవల లీక్ అయిన నీట్ పేపర్ లీక్ తో మనస్తాపంతో 22 మంది చనిపోతే,కేంద్రంలోని మీ కూటమి ప్రభుత్వానిది బాధ్యత కాదా అన్నారు. పరీక్ష పత్రాలు లీకేజీపైన జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన భావి భారత పౌరులు,భవిష్యత్తు సంపద యువతను తక్కువ చేసి చూపటంపై ఆక్షేపించారు. ఇప్పటికైన మీ వైఖరిని మార్చుకొని యువతకి అండగా నిలవాలని కోరారు.

# డీఎస్సీ నియామకాలలో అవకతవకలు పై పోరాటానికి సిద్ధం కావాలి: వంగా గీత

పిఠాపురం(ప్రజా సీమ )

డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వాటిపై పోరాటానికి విద్యార్థులు, నిరుద్యోగ యువత సిద్ధం కావాలని పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి వంగా గీత విశ్వనాథ్ పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు ప్రకారం , జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా సూచనల మేరకు మంగళవారం పిఠాపురంలోని ప్రభుత్వాస్పత్రి ఎదురుగా ఉన్న వీణా కన్వెన్షన్‌లో డీఎస్సీ అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ, డీఎస్సీ ప్రక్రియలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై పార్టీ ఆధ్వర్యంలో త్వరలో మండల స్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్దఎత్తున పాల్గొని తమ హక్కుల కోసం గొంతెత్తాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, యువజన విభాగం, విద్యార్థి విభాగం నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు సేవలు అమూల్యం

**- జయంతి వేళ కొనియాడిన ఏఎస్పీ యం.వెంకటాద్రి**

మదనపల్లె (ప్రజా సీమ) :

దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలను అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు,అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉన్నత పదవుల్లో ఉన్నా సామాన్యుడిలా జీవిస్తూ,1977 తుఫాను సమయంలో కృష్ణారావు చేసిన నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని అదనపు ఎస్పీ కొనియాడారు. నిజాయితీ,అంకితభావంతో ప్రజలకు విధులు నిర్వర్తించడమే మనం ఆయనకు అర్పించే నిజమైన ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) యు.రంగనాథ్ బాబు,ఆర్ఎస్ఐలు చంద్రశేఖర్,మగ్బుల్,కార్యాలయ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.



# సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీ,

పుల్లంపేట,(ప్రజా సీమ)

సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీ అని పుల్లంపేట టిడిపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు తెలియజేశారు. రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి ఆదేశాల మేరకు పుల్లంపేట మండలంలోని టి.కమ్మపల్లి గ్రామ పంచాయతీలో టి.డి.పి అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి తెలియజేసి మంచి ప్రభుత్వానికి అండదండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కావుటూరు వెంకటాద్రి నాయుడు, నాగినేని వెంకటయ్యనాయుడు,ముమ్మినేనిసుబ్రహ్మణ్యంనాయుడు,నాగినేనిరెడ్డెమ్మ,నేలపాటిరత్నమ్మ,కంచర్లకృష్ణకుమారి,కర్ణంనరసమ్మ,భీమిశెట్టి గంగాధర్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మిట్స్ వర్శిటీలో ఎంబిఏ,ఎంసీఏ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## - రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ)

: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీలో 2026--27 విద్యా సంవత్సరానికి ఎంబీఏ (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) మరియు ఎంసీఏ (మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్) కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్యప్రణాళిక,ఆధునిక ప్రయోగశాలలు,మెరుగైన మౌలిక సదుపాయాలు,అనుభవజ్ఞులైన అధ్యాపకులు,ఇంటర్న్‌షిప్‌లు,పరిశ్రమలతో భాగస్వామ్య కార్యక్రమాలు,ప్లేస్‌మెంట్ మరియు కెరీర్ మార్గదర్శక సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.వ్యాపార నిర్వహణ,సమాచార సాంకేతిక రంగాల్లో విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకునేందుకు అవసరమైన జ్ఞానం,ప్రాయోగిక నైపుణ్యాలు,వృత్తిపరమైన సామర్థ్యాలను విద్యార్థుల్లో అభివృద్ధి చేయడం ఈ కోర్సుల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ఎంబీఏ మరియు ఎంసీఏ కోర్సులకు సాధారణ సెమిస్టర్ ఫీజు రూ.60,000గా నిర్ణయించగా,అర్హత పరీక్షలో 75 శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు,ఐసెట్ లేదా ఇతర సీఈటీ పరీక్షల్లో 500లోపు ర్యాంకు,ఎంబీఏ అభ్యర్థులకు క్యాట్/మ్యాట్ పరీక్షల్లో 75 పర్సంటైల్ లేదా అంతకంటే ఎక్కువ సాధించిన అర్హులైన విద్యార్థులకు ఫీజు రాయితీ వర్తిస్తుందని తెలిపారు. అటువంటి విద్యార్థులకు సెమిస్టర్ ఫీజు రూ.50,000గా ఉంటుందని పేర్కొన్నారు.ఆసక్తి గల విద్యార్థులు అడ్మిషన్.మిట్స్.ఎసి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.మరి న్ని వివరాలకు 7330803555,7330852555 నంబర్లను సంప్రదించాలని విశ్వవిద్యాలయ అధికారులు సూచించారు.



# కాంగ్రెస్ పార్టీలో కలిచెర్ల మస్తాన్ రెడ్డికి కీలక బాధ్యతలు

## - ఐఎన్ టియుసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం

మదనపల్లె (ప్రజా సీమ) :



అన్నమయ్య జిల్లా,పెద్దమండ్యం మండలం,కలిచర్లకు చెందిన మస్తాన్ రెడ్డికి ఐఎన్ టియుసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సోమవారం నియమితులయ్యారు.ఈ నియామకంపై లోకసభ ప్రతి పక్షనేత రాహుల్ గాంధీకి,ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వై.ఎస్ షర్మిలమ్మ,ఐఎన్ టియుసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పూల చంద్రశేఖరతోపాటు జాతీయ,రాష్ట్ర,జిల్లా కాంగ్రెస్ నాయకుల ఆశీస్సులు అందించారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.తమపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు ,కార్మికుల సమస్యలపై,వారి అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంతం లేకుండా పనిచేస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా ఐఎన్ టియుసిఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మల్లికార్జున,అనంతపురం అధ్యక్షులు రామాంజులు,ఉపాధ్యక్షులు క్రిష్ణమూర్తి,రామ్మూర్తి నాయక్ తదితరులు మస్తాన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# పిఠాపురంలో 24,25 వార్డులలో సీపీఐ ఇంటింటా ప్రచారం

## ఆగస్టు 9న భారీ పాదయాత్ర

పిఠాపురం:(ప్రజా సీమ )

సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని, మరి ఏ మొహం పెట్టుకుని స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తారని సీపీఐ జిల్లా కార్యదర్శి కే. బోడకొండ ప్రశ్నించారు. పిఠాపురం పట్టణ పరిధిలోని 24, 25 వార్డులలో మంగళవారం సీపీఐ బృందం, దళిత నాయకులు ఇంటింటా పర్యటించారు. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు పొంది, ఇప్పటివరకు స్థలాలు దక్కని బాధితులను వారు కలుసుకుని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 9వ తేదీన చేపట్టబోయే పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా కే. బోడకొండ మీడియాతో మాట్లాడుతూ, ఏళ్లు గడుస్తున్నా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఎందుకు అప్పగించడం లేదని నిలదీశారు. గత ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి సేకరించిన స్థలాలను లేఅవుట్లు చేసి పేదలకు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇళ్ల స్థలాల ప్రస్తావన తేకపోవడంతోనే, బాధితులను కలుపుకొని భారీ పాదయాత్రకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ధరలు, చార్జీలు పెంచబోమని, సంపద సృష్టిస్తామని నమ్మబలికిన కూటమి ప్రభుత్వం.. అధికారం చేపట్టాక విపరీతంగా ధరలు పెంచేసిందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, రైతులకు సాగునీరు అందించడం లేదని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై పాదయాత్ర ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సాకా రామకృష్ణ, 24వ వార్డు మాజీ కౌన్సిలర్ కండవల్లి సుబ్బారావు, ముప్పిడి ఏసుదాసు, కే. అరుణ తదితరులు పాల్గొన్నారు



# వెలుగులో అట్టహాసంగా సుశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





## - దివ్యాంగులు,వృద్ధులకు అన్నవితరణ

## - శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు,బంధువులు

మదనపల్లె (ప్రజా సీమ)

పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో మంగళవారం సుంకర కృష్ణ (టిటిడి),కళావతి,పద్మావతిమంజులల మనువడు భరత్ కుమార్,దీపికల ముద్దుల తనయుడు సుశాంత్ రెడ్డి మూడవ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఇందులో భాగంగా వెలుగు చిన్నారులు,సిబ్బంది,కుటుంబ సభ్యులు,బంధువులు సుశాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెలుగు సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సుంకర కృష్ణ కుటుంబ సభ్యులు శుభకార్యాలను వెలుగు సంస్థలో జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.అంతే కాకుండా ఆయన ముద్దుల మనువడు సుశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ప్రతి ఏడాది మా సంస్థలో జరుపుకొని అన్నవితరణ చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు.ప్రతి ఒక్కరూ ఆడంబరాలకు దూరంగా ఉండి సమాజసేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా సుశాంత్ రెడ్డి ఉన్నత విద్యలను అభ్యసించి అవ్వ తాతల,తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు.అనంతరం సుశాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వెలుగు సంస్థలో దివ్యాంగులు,వృద్ధులకు అద్భుత సౌకర్యాలు కల్పిస్తున్నారని కొనియాడారు.మా చిన్నికృష్ణుడు సుశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వెలుగు వృద్ధులు,చిన్నారుల సమక్షంలో జరుపుకోవడం సరికొత్త ఆనందాన్ని నింపిందన్నారు.వారి ఆశీస్సులు మా చిన్నారికి కొండంత అండ అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దేవమ్మ,రంజిత్,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మీ,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి

## - డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

## - వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ డిమాండ్

మదనపల్లె (ప్రజా సీమ)

: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్సీ-2025 నియామక ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని,రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం మదనపల్లెలోని దేశాయ్ ఫంక్షన్ హాల్‌లో టౌన్ హాల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ డీఎస్సీ-2025 నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవు తున్నాయని, పరీక్షల నిర్వహణ,మూల్యాంకనం, ఫలితాల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా సీబీఐతో నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు,నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు .డీఎస్సీని పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించడంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విఫలమయ్యారని,దీనికి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మదనపల్లె మున్సిపల్ మాజీ చైర్మన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ నియామకాలు లక్షలాది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత కీలక ప్రక్రియ అని అన్నారు.అలాంటి ప్రక్రియపై ప్రజల్లో,అభ్యర్థుల్లో అనుమానాలు వ్యక్తమవుతు న్నప్పుడు ప్రభుత్వం పారదర్శకంగా స్పందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను క్రమంగా బలహీనపరిచే పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ ఆలస్యం కావడం,విద్యా కానుక,ఫీజు రీయింబర్స్‌మెంట్,వసతి దీవెన వంటి పథకాల అమలులో జాప్యం,హాస్టళ్లలో మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు.ఎస్ఈసీ సభ్యురాలు షమీమ్ అస్లాం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు ఎంత చేసినా రాష్ట్ర ప్రజలు వాస్తవాలను గుర్తిస్తున్నారని ,యువత ఆశలను వమ్ము చేసిన ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.యువత భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,రాష్ట్ర మైనారిటీ యువజన విభాగ కార్యదర్శి ఎస్.కె.ఇర్ఫాన్,కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి,కేశవ రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకట రమణారెడ్డి,డి.కరుణాకర్ రెడ్డి,రెడ్డిశేఖర్ రెడ్డి,విద్యార్థి విభాగ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హేమంత్,ఫిరోజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ రాయల్,గణేష్,విష్ణు చౌదరి,బాలాజీ, యోగానంద్ రెడ్డి,రవితేజ,వెలుగు చంద్ర, రాధాకృష్ణ,బాలగంగాధర్ రెడ్డి, పాల్ చంద్రశేఖర్, సుధాకర్,ఈశ్వర్ నాయక్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,శీలం రమేష్,కొత్తపల్లి మహేశ్,గ్రానైట్ మహేశ్, బీరంగి రేవతి,శారదా రెడ్డి,శ్యామల, నాగమణి ,ధనలక్ష్మి, మంజుల,యూనస్, నాగరాజ రెడ్డి,శరత్ రెడ్డి,ఎంపీటీసీ రమణ,రమణ నరసింహులు,రెడ్డి వీరే గౌడ్,తిమ్మయ్య,ఎన్. నవాజ్,తాజ్ బాషా (క్వాలిటీ నట్స్),షేక్ జబి,యాసిన్ ,ఈశ్వరయ్య,మాధవ రెడ్డి,మజ్జిగ కేశవ యాదవ్,ఆవుల విశ్వనాథ్,చీకలబైలు చంద్ర,చలపతి, సత్తార్,ఫక్రుద్దీన్,తాళే సుబ్రహ్మణ్యం,సమద్,సాధిక్,ముజీబ్ తదితర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన

## బాలయ్యగారిపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పర్యటన.. సంక్షేమ పథకాలపై ప్రజలతో ముఖాముఖి

కలకడ ప్రజాసీమ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో చేపట్టిన “ఇంటింటికీ తెలుగుదేశం” కార్యక్రమం కలకడ మండలంలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా కలకడ మండలం బాలయ్య గారి పల్లి గ్రామపంచాయతిలో శాసనసభ్యులు , మాజీ సర్పంచ్ కె. విశ్వనాథ్‌తో కలిసి బాలయ్యగారిపల్లి పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. పెన్షన్లు, రేషన్, మహిళల సంక్షేమం, రైతులకు అందుతున్న పథకాలు, విద్యార్థుల కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. పథకాల లబ్ధి సక్రమంగా అందుతోందా లేదా అనే విషయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రజల అభిప్రాయాలను ఎమ్మెల్యే శ్రద్ధగా విన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజలతో నేరుగా మాట్లాడటం ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడంతో పాటు, వారి సూచనలు, సలహాలను స్వీకరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పార్టీ నాయకులకు తెలిపారు.బాలయ్యగారిపల్లి పంచాయతీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళలు, యువత, రైతులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, తమ సమస్యలను ఓపికగా విన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంతో బాలయ్యగారిపల్లి పంచాయతీలో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం కొనసాగుతోందని నాయకులు తెలియజేశారు



ప్రజాసీమ

# కుక్కకాటు నివారణపై బి.టి.కళాశాలలో అవగాహన సదస్సు

- హాజరైన వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.రోహిణి

మదనపల్లె (ప్రజా సీమ)

దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వీధికుక్కల వల్ల కలిగే ప్రమాదాల నివారణ,రాబీస్ వ్యాధిపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మదనపల్లెలోని బి.టి.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు .కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వీధి కుక్కల సమస్య అధికమవుతున్న నేపథ్యంలో ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని,ఈ అంశంపై సుప్రీంకోర్టు కూడా ప్రత్యేకంగా దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిందని తెలిపారు.ప్రతి ఒక్కరూ రాబీస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మదనపల్లె పట్టణ వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.రోహిణి మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు మూడు నెలల వయస్సు వచ్చిన వెంటనే మొదటిసారిగా రాబీస్ టీకా వేయించాలని,అనంతరం ప్రతి సంవత్సరం వ్యాక్సినేషన్ చేయించడం తప్పనిసరని సూచించారు.జంతువుల లాలాజలంతో ప్రత్యక్ష సంబంధాన్ని నివారించాలని,వీధి కుక్కల్లో రాబీస్ లక్షణాలు కనిపిస్తే వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు.అటువంటి కుక్కలను అధికారులు పట్టుకొని శస్త్రచికిత్స ద్వారా సంతానోత్పత్తి సామర్థ్యం లేకుండా చేసి,రాబీస్ టీకాలు వేసి తిరిగి వదిలేస్తారని వివరించారు.రాబీస్ వ్యాధికి టీకాను ప్రముఖ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్ కనుగొన్నారని తెలిపారు.అనంతరం స్థానిక వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ ఎస్.పావని మాట్లాడుతూ రాబీస్ వ్యాధి కేవలం కుక్కల ద్వారా మాత్రమే కాకుండా



పిల్లులు,కోతులు వంటి ఇతర జంతువుల ద్వారా కూడా వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు.కుక్క లేదా ఇతర జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు,స్వచ్ఛమైన నీటితో బాగా కడిగి,ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రాబీస్ నిరోధక టీకాలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమం ముగింపులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి సభకు హాజరైన అతిథులు ,అధ్యాపకులు,విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.రవీంద్రనాథ్ రెడ్డి సమన్వయం చేశారు.అధ్యాపకులు డాక్టర్ డి.శ్రీనివాసులు,డాక్టర్ జి.చిన్నారెడ్డి, టి.బాలాజీ,ఎల్.బి.ప్రసాద్,డాక్టర్ కృష్ణవేణి,డాక్టర్ ఎస్.గురుప్రసాద్, మాధవి తదితర అధ్యాపకులతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత నిధులు వెచ్చించి పెన్షన్లు అందిస్తున్న రామిరెడ్డి ధ్వజా రెడ్డి

## పేదల సేవకు అంకితమైన రామిరెడ్డి ధ్వజా రెడ్డి.

రైల్వే కోడూరు (ప్రజాసీమ ):

రైల్వే కోడూరు మండలంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 45 మంది అభాగ్యులకు 1,23,000 నగదును స్వయంగా ఆయన చేతుల మీదుగా బాధితులకు అందజేశారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు మండలంలో గత కొన్ని నెలలుగా సొంత నిధులతో బాధితులకు అందజేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆయన అన్నారు. ముఖ్యంగా సమాజ సేవ చేయడం దేవుడిచ్చిన వరంగా భావించి తమ నాయకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సేవ చేయడంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా పెన్షన్లు అందుకున్న వారు రామిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెంకోట రత్తమ్మ , సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,ఓబుల్ రెడ్డి,, ఆనంద్ యాదవ్,సర్పంచులు ఆర్ వి రమణ, నాయని హరికృష్ణ రెడ్డి, ఆనాల చెంగల్ రెడ్డి, గోపి, సుబ్రమణ్యం ఎంపీటీసీలు నూకా మహేశ్వర్ రెడ్డి, షేక్ షఫీ , యాదవ సంఘం నాయకులు ఆనంద్ యాదవ్,మల్లు కృష్ణారెడ్డి, బత్తల సుబ్రమణ్యం,అనంతరాజుపేట మైనార్టీ నాయకులు షేక్ షఫీ, బత్తల మని , కంభం శ్రీనివాసరెడ్డి, బైరెడ్డి అనిల్ రెడ్డి, శ్రీరాములు ,మరియు తదితరులు పాల్గొన్నారు.



# కన్నతల్లిని, కన్నకూతురిని కడతేర్చిన కర్కోటకుడు





## కడపలో జంట హత్యల కలకలం

## పింఛన్ డబ్బులు, కుమార్తె ప్రేమ వ్యవహారం కోణాల్లో పోలీసుల దర్యాప్తు

కడప ఆగస్టు 4 ,( ప్రజా సీమ):

కన్నతల్లితో పాటు సొంత కుమార్తెను హత్య చేసినట్లు అనుమానిస్తున్న ఘటన కడప జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. సిద్ధవటం మండలం పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బాబు కడప నగరంలోని దండోరా కాలనీలో కుటుంబంతో నివాసముంటూ పెయింటర్గా పనిచేస్తున్నాడు. అతని భార్య సుజాత రిమ్స్ ఆస్పత్రిలో స్వీపర్గా విధులు నిర్వహిస్తోంది. వీరికి ముగ్గురు సంతానం. పెద్ద కుమార్తె హారిక (21) బీటెక్ చదువుతూ మధ్యలోనే చదువు నిలిపివేసి ఇంటి వద్ద ఉంటుండగా, కుమారుడు మనీ పాలిటెక్నిక్ చదువుతున్నాడు. మరో కుమారుడు అవినాష్ పదో తరగతి చదువుతూ హాస్టల్లో ఉంటున్నాడు. బాబు తల్లి ఓబులమ్మ వనిపెంట సమీపంలోని తన పుట్టింటి వద్ద నివాసముంటోంది. ఈ క్రమంలో ఓబులమ్మ మాచుపల్లి సమీపంలో హత్యకు గురైనట్లు సమాచారం. ఆమె హత్య వెనుక పింఛన్ డబ్బులకు సంబంధించిన వివాదం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు హారిక ప్రేమ వ్యవహారం విషయంలో కొంతకాలంగా కుటుంబంలో గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం ఇంటికి వచ్చిన బాబు హారిక గొంతుకు చున్నీ బిగించి హత్య చేసి, ఇంటికి తాళం వేసి వెళ్లిపోయినట్లు ఆమె తల్లి సుజాత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.సోమవారం రాత్రి ఇంటికి తిరిగి వచ్చిన సుజాతకు ఇంటికి తాళం వేసి ఉండటంతో భర్త వస్తాడని భావించి కుమారుడితో కలిసి ఇంటి పైభాగంలోని టెర్రస్పై నిద్రించింది. రాత్రంతా భర్త రాకపోవడంతో మంగళవారం ఉదయం తాళాలు పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా హారిక మృతి చెంది ఉండటాన్ని గుర్తించి రిమ్స్ పోలీసులకు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న సీఐ రాజగోపాల్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదే సమయంలో బాబు తల్లి ఓబులమ్మ కూడా హత్యకు గురైన విషయం వెలుగులోకి రావడంతో రెండు ఘటనలపై పోలీసులు దృష్టి సారించారు. తల్లి ఓబులమ్మ హత్యకు ఆర్థిక వ్యవహారాలు, కుమార్తె హారిక హత్యకు ప్రేమ వ్యవహారం కారణమై ఉండవచ్చనే కోణాలతో పాటు ఇతర కారణాలపైనా పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. బాబును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. రెండు హత్యలకు గల పూర్తి కారణాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## విద్యుత్ భవన్లో మొక్కలు నాటిన ఎస్ఈ సోమ శ్రీనివాసులు

కడప ఆగస్టు 4 (ప్రజా సీమ):

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఏపీఎస్పీడీసీఎల్ కడప సూపరింటెండింగ్ ఇంజనీర్ సోమ శ్రీనివాసులు పేర్కొన్నారు. కడపలోని విద్యుత్ భవన్ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సోమ శ్రీనివాసులు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ భవన్ పరిసరాలను హరితవనంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వల్ల కార్యాలయ పరిసరాలు పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతాయని తెలిపారు. విద్యుత్ సంస్థలు కూడా పర్యావరణహిత కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మధుసూదన్, నాగరాజు, హరిసేవ్య నాయక్, రమేశ్, రమణారెడ్డితో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కలను కేవలం కార్యక్రమానికే పరిమితం చేయకుండా అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అధికారులు పేర్కొన్నారు.



# నాణ్యతలేని దోసకాయ విత్తనాలపై రైతుల ఫిర్యాదు





## -అధికారులు సంయుక్త క్షేత్ర పరిశీలన

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలుదోసకాయ విత్తనాల నాణ్యతపై రైతులు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం అధికారులు సంయుక్త క్షేత్ర పరిశీలన నిర్వహించారు.సృజన సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన దోసకాయ విత్తనాల నాణ్యతపై గొల్లప్రోలు పట్టణానికి చెందిన పలువురు రైతులు ఫిర్యాదు చేయడంతో ఈ పరిశీలన చేపట్టారు.ఈ పరిశీలనలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రాంతీయ ఉద్యాన పరిశోధన కేంద్రం, కోవ్వూరు శాస్త్రవేత్త డా. వి. శివకుమార్, వ్యవసాయ అధికారి కెవివి. సత్యనారాయణ,ఉద్యాన శాఖ అధికారి వై.సోమ రాజశేఖర్ పాల్గొన్నారు. విత్తనాలు మొలకెత్తకపోవడంతో మొగలి వీరబాబు,జ్యోతుల వీరబాబు, మొగలి దొరబాబు, మాదేపల్లి చిట్టిబాబు,మొగలి లోవరాజు తదితర రైతులు తమ సమస్యలను సంయుక్త కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే విత్తనాలను విక్రయించిన స్థానిక శ్రీనివాస ఏజెన్సీస్ యజమాని కేదారిసెట్టి వెంకట సూర్యనారాయణ కూడా హాజరై సంబంధిత వివరాలను కమిటీకి అందజేశారు.విత్తనాల తయారీ సంస్థ సృజన సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్కు ముందస్తుగా సమాచారం ఇచ్చి ప్రతినిధిని పంపాలని కోరినప్పటికీ, సంస్థ తరఫున ఎవరూ హాజరుకాలేదని అధికారులు తెలిపారు.సంయుక్త కమిటీ రైతులు సమర్పించిన విత్తన ప్యాకెట్లు,కొనుగోలు బిల్లులు,ఇతర ఆధారాలను పరిశీలించింది. అలాగే పంట వయస్సు, మొక్కల ఎదుగుదల,పుష్పించే దశ, కాయల ఏర్పాటు,పంట ఆరోగ్య పరిస్థితి, కాయల ఆకారం,పరిమాణం, రంగు,ఏకరూపత,ఆఫ్-టైప్ లక్షణాలు,పురుగు, వ్యాధుల ప్రభావం,దిగుబడి, మార్కెట్ విక్రయయోగ్యత రైతులకు జరిగిన ఆర్థిక నష్టం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో నమోదు చేసింది.

శాస్త్రవేత్త సాంకేతిక నివేదిక అందిన అనంతరం సంయుక్త కమిటీ సమగ్ర నివేదికను పిఠాపురం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులకు సమర్పించారు. అనంతరం శాస్త్రవేత్త నివేదిక,సంయుక్త కమిటీ పరిశీలనలు,అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి విత్తనాల చట్టం--1966 ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని అధికారులు వెల్లడించారు.

# సత్యగిరిలో అక్రమ తవ్వకాలపై ఆర్డీఓ పరిశీలన

## -అన్నవరం చర్యలు తీసుకుంటాం.. మొక్కలు నాటి సహజ సౌందర్యం పునరుద్ధరిస్తాం

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

అన్నవరం సత్యగిరి దిగువ ప్రాంతంలో జరిగిన అక్రమ తవ్వకాలపై పెద్దాపురం ఆర్డీఓ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. విశ్వ హైందవ పరిషత్ నాయకులతో కలిసి తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా అక్రమ తవ్వకాలపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ తెలిపారు. అలాగే అతి త్వరలోనే ఆ ప్రాంతమంతా మొక్కలు నాటి సత్యగిరి సహజ సౌందర్యాన్ని పునరుద్ధరించే కార్యక్రమాన్ని చేపడతామని హామీ ఇచ్చారు.విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సత్యగిరి పరిరక్షణ విషయంలో ఆర్డీఓ సానుకూలంగా స్పందించడం అభినందనీయమన్నారు. అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రాంతాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. సత్యగిరి పరిరక్షణకు సహకరిస్తూ స్పందించిన పెద్దాపురం ఆర్డీఓకు విశ్వ హైందవ పరిషత్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ప్రజాసీమ

# కొత్తపల్లి మండలంలో రైతులకు పంటల బీమాపై అవగాహన సదస్సు

పిఠాపురం (ప్రజా సీమ )

నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రావు అక్షయ్, గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఎండపల్లి గ్రామ రైతు భరోసా కేంద్రంలో మంగళవారం రైతులకు పంటల బీమా మరియు "పొలం పిలుస్తోంది" కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మురాలశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వ వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకుని పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ౹ా4 కార్యక్రమం ద్వారా సత్యవతి అనే మహిళను దత్తత తీసుకుని ఆమెకు నిత్యావసర సరుకులు, మందులు అందజేశారు.

రావు అక్షయ్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తుగా పంటలకు బీమా చేయించుకుని నష్టాల నుంచి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి గ్రామ జనసేన ఇన్‌చార్జ్ గుండ్ర కిషోర్, జనసేన సీనియర్ నాయకులు గుండ్ర జగ్గారావు, గాది కొండబాబు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





# హైస్కూల్ మీటింగ్ హాల్ స్టేజ్ బ్యాక్ గ్రౌండ్ స్క్రీన్ వితరణ

## - వాసవి క్లబ్ అధ్యక్షులు వివి కృష్ణారావు వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీటింగ్ హాల్ స్టేజ్ బ్యాక్ గ్రౌండ్ స్క్రీన్ ను మదనపల్లె వాసవి క్లబ్,ఆధ్వర్యంలో 8వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగిందని మదనపల్లె వాసవి క్లబ్ అధ్యక్షులు వివి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా వివి కృష్ణారావు మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం రోజు గుర్తుగా సరస్వతి నిలయంగా పేరు పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు మీటింగ్ హాల్ కు వెనుక భాగం తెరను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వివి కృష్ణారావు, సెక్రటరీ వినయ్ కుమార్,ట్రెజరర్ కోటా చంద్రశేఖర్ గుప్తా,ఫాస్ట్ ప్రెసిడెంట్స్ ముంటిమడుగు నగేష్,ఫణి కుమార్,ఏవి శివప్రసాద్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బికే అనిల్ కుమార్,గార్ల మోహన్ బాబు,సూరె విజయ్ కుమార్,పీవీ సుబ్రహ్మణ్యం,రాచపల్లి రాఘవేంద్ర,జి.ముని కిషోర్,ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



# కాకినాడ జిల్లాలో విచిత్ర ఘటన.. చోరీ చేసిన సొత్తు తిరిగి ఇచ్చిన దొంగలు..!

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

కరప మండలంలో ఓ విచిత్ర ఘటన వెలుగుచూసింది. జూలై 18న ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన దొంగలు బంగారం, నగదును ఎత్తుకెళ్లారు. అయితే సుమారు రెండు వారాల తర్వాత అదే ఇంటి వద్దకు వచ్చి చోరీ చేసిన బంగారం, మిగిలిన నగదును తిరిగి వదిలేసి వెళ్లడం ఆశ్చర్యానికి గురిచేసింది. అంతేకాకుండా, తాము చేసిన పని తప్పేనని అంగీకరిస్తూ బాధితులకు క్షమాపణలు తెలుపుతూ ఓ లేఖను కూడా వదిలివెళ్లారు. అందులో చోరీ చేసిన మొత్తంలో రూ.22 వేల నగదును అవసరాల కోసం ఖర్చు చేశామని, ఆ మొత్తాన్ని మాత్రమే తిరిగి ఇవ్వలేకపోతున్నామని పేర్కొన్నారు. ఈ అనూహ్య ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తూ, లేఖతో పాటు ఇతర ఆధారాలను పరిశీలిస్తున్నారు.



# గ్రామీణాభివృద్ధి విభాగంలో జాతీయ అవార్డు అందుకున్న రాజన్న ఫౌండేషన్

తిరుపతి, ఆగస్టు 4 ప్రజా సీమ:

సీఎస్ఆర్ టైమ్స్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని లీ మెరిడియన్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన 13వ జాతీయ కార్పొరేట్ సామాజిక బాధ్యత ఢ పర్యావరణ, సామాజిక, సుపరిపాలన సదస్సు మరియు అవార్డులు--2026లో గ్రామీణ ఢ మౌలిక సదుపాయాల అభివృద్ధి (గ్రామాభివృద్ధి) విభాగంలో రాజన్న ఫౌండేషన్ ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డును అందుకుంది. ఈ అవార్డును రాజన్న ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరీనేని భారతదేశంలోని రొమేనియా రాయబారి సెనా లతీఫ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ మాజీ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి భాస్కర్ ఛటర్జీ చేతుల మీదుగా అందుకున్నారు. విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి, గ్రామాల సమగ్ర అభివృద్ధి రంగాల్లో రాజన్న ఫౌండేషన్ చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్, రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి పట్ల మా నిబద్ధతకు ఈ జాతీయ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ఈ గౌరవాన్ని మా ఉద్యోగులు, భాగస్వాములు, గ్రామీణ ప్రజలకు అంకితం చేస్తున్నాం. సమగ్ర గ్రామీణాభివృద్ధి ద్వారా 'వికసిత్ భారత్--2047' లక్ష్య సాధనకు రాజన్న ఫౌండేషన్ తన సేవలను మరింత విస్తరిస్తుంది" అని అన్నారు. సమ్మిళిత భారత నిర్మాణంలో బాధ్యతాయుత వ్యాపారాల పాత్ర" అనే అంశంతో నిర్వహించిన ఈ సదస్సులో



వికసిత్ భారత్--2047 మరియు ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధనకు విశేష కృషి చేస్తున్న సంస్థలను సత్కరించారు.

# రహదారి భద్రతే ప్రయాణికులకు శ్రీరామరక్ష

## - జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

## - రోడ్డు ప్రమాదాల నివారణపై అధికారులకు దిశానిర్దేశం

మదనపల్లె (ప్రజా సీమ)

: అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టి,ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కీలక అడుగులు వేసింది. మంగళవారం మదనపల్లె కలెక్టరేట్‌లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ (డీఆర్ఎస్‌సీ) ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ కీలక సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలు పాల్గొని,రహదారి భద్రతా చర్యలు,ప్రమాదాల నివారణపై వివిధ శాఖల అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంస్థలు,రద్దీగా ఉండే ముఖ్యమైన ప్రాంతాల వద్ద పాదచారుల కోసం తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారులపై పేరుకు పోయిన దుమ్ము,ధూళిని ఎప్పటి కప్పుడు తొలగించాలి. కచ్చితంగా వీధి దీపాలు వెలిగేలా చూసి రహదారి భద్రతను మెరుగుపరచాలని,ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి,ఆయా శాఖల అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించాల. అక్కడ తక్షణమే కనీస భద్రతా చర్యలు చేపట్టాలి. ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించేందుకు అన్నమయ్య జిల్లాకు ప్రత్యేకంగా ఒక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆస్పత్రికి చేర్చి ప్రాణాలు నిలబెట్టే 'రహ్ వీర్'లను ఆగష్టు 15 నాటికి గుర్తించి సత్కరించేలా చర్యలు తీసుకోవాలి. జాతీయ రహదారుల వెంబడి తగిన వెలుతురు,కనీస సౌకర్యాలతో కూడిన వాహనదారుల విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. పట్టణాల్లో ట్రాఫిక్ కు,పాదచారులకు అంతరాయం కలిగించే చెత్త కుండీలు,ఇతర అడ్డమైన వస్తువులను తక్షణమే తొలగించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూరాత్రి వేళల్లో ప్రమాదాల బారినపడకుండా వ్యవసాయ ట్రాక్టర్ల వెనుక భాగంలో తప్పనిసరిగా రేడియం రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలి. రహదారులపైకి వచ్చే పశువులను దూరం నుండే గుర్తించేందుకు వీలుగా వాటి మెడలకు రిఫ్లెక్టివ్ కాలర్ టేపులు కట్టాలి. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల మధ్య కాలంలోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని,ఆ సమయంలో పోలీస్ నిఘా,వాహన తనిఖీలను మరింత కఠినతరం చేయాలన్నారు. అనధికార పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలపకుండా నో పార్కింగ్ సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని,నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు. మదనపల్లె పట్టణంలో వాహన దారులకు తీవ్ర ఇబ్బందిగా మారిన అనవసరమైన స్పీడ్ బ్రేకర్లను వెంటనే తొలగించాలి. ఆటోల కోసం ప్రత్యేకంగా స్థలాలను గుర్తించి,వాటిని అక్కడే నిలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులను రక్షించే రహ్ వీర్ పథకం మరియు పీఎం రాహత్ పథకాల మార్గదర్శకాలను అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ (మదనపల్లె),రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్ .కృష్ణమోహన్ తోపాటు,రవాణా,వైద్య ఆరోగ్య శాఖ,పంచాయతీ రాజ్,జాతీయ రహదారుల సంస్థ,మదనపల్లె,రాయచోటి ట్రాఫిక్ సీఐలు,సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# జిల్లాలో ఘనంగా మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు...

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

తెలుగు భాషాభివృద్ధికి, సంస్కృతి పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, 'దివిసీమ గాంధీ'గా మండలి వెంకట కృష్ణారావు ప్రజల మన్నన లందుకున్నారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు కాకినాడ జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఇతర అధికారులతో కలిసి మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. అవనిగడ్డ శాసనసభ నియోజక వర్గం నుంచి 1972లో ఏకగ్రీవంగా ఎన్నికై శాసనసభ్యుడిగా సేవలందించిన మండలి వెంకట కృష్ణారావు,దివి సీమ ప్రాంతంలో నిరుపేదల కు బంజరు భూములను పంచే బృహత్తర కార్యక్రమా నికి 1955లోనే శ్రీకారం చుట్టారు. సుమారు 15 వేల ఎకరాల బంజరు భూముల ను పేదలకు పంపిణీ చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయ మైనదని కొనియాడారు. 1974లో విద్యా, సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి గా బాధ్యతలు చేపట్టిన ఆయన1975లో హైదరాబాద్‌లో జరిగిన ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలకు కార్య నిర్వా హక అధ్యక్షుడి గా వ్యవహరించి ఆ కార్యక్రమాన్ని దిగ్విజయం గా నిర్వహించారని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. అలాగే అంతర్జాతీయ తెలుగు కేంద్రం ప్రథమ అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారనన్నారు.



ఇటువంటి మహనీయుని ఆశయాలను, విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సి ఈ ఓ,జిల్లా పర్యటకశాఖ అధికారి లక్ష్మణరావు,జెడ్పీ ఏవో ఎం. బుజ్జిబాబు ఇతర పర్యటనశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రామచంద్రాపురం ప్రాజెక్టు సిడిపిఓ వి వి వి వరలక్ష్మి గారు ఆదేశాల మేరకు. తల్లిపాల వారోత్సవం


ప్రజా సీమ )

కె గంగవరం మండలం పేకేరు సెక్టార్ ఎర్ర పోతవరం గ్రామమునందు తల్లి పాల వారోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ నెల అనగా ఆగస్టు 1 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు తల్లి పాలపై గర్భిణీ స్త్రీలు బాలింతలకు అవగాహన కార్యక్రమం ప్రభుత్వం వారు ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేయడమైనదిదీనిలో భాగంగా ఎర్రపోతవరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపర్వైజర్ యం పార్వతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ఇచ్చే ముర్రిపాలు అధిక పోషక విలువలు ఉంటాయి. కావున మొదటి గంటలోనే శిశువుకు తల్లిపాలు ఇచ్చినట్లయితే ఇమ్యూనిటీ పెరుగుతుందని, తల్లి బిడ్డల అనుబంధం పెరుగుతుందని, తల్లి గర్భాశయం యధాస్థితికి రావడానికి మరియు బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుందని తెలియజేశారుబిడ్డ కోరినప్పుడు ప్రతి రెండు గంటలకు తల్లిపాలు ఇవ్వడం, బిడ్డకు 6 నెలలు తల్లిపాలు ఇవ్వాలని ఇతర ఆహార పదార్థాలు ఇవ్వరాదని కనీసం నీళ్లు కూడా ఇవ్వరాదని తెలిపారు. ఈ విధముగా చేసినట్లయితే శిశువు అనారోగ్యమునకు గురికారు అని ఈ సందర్భంగా తెలియజేశారుఈ కార్యక్రమంలో తల్లులు అంగన్వాడి కార్యకర్తలు కె సునీత కుమారి ఇ శ్రీదేవి యం సుగుణసుందరి పాల్గొన్నారు.



# శూర్పణఖ పాత్ర సంక్లిష్టమైనది: రకుల్

మునుపెన్నడూ చేయని శూర్పణఖ అనే కొత్త పాత్రతో 'రామాయణ' సినిమాలో అలరించడానికి రకుల్ ప్రీత్ సింగ్ సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఓ అభిమాని 'మీరీ పాత్రను అంగీకరించడానికి కారణమేంటని అడగ్గా.. దీనికి సామాజిక మాధ్యమాల వేదికగా బదులిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది రకుల్. శూర్పణఖ పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఆమెలోని సంక్లిష్టత. చరిత్ర తరచుగా ఆమెను కేవలం ఒకే ఒక్క ఘట్టం ద్వారా మాత్రమే గుర్తుంచుకుంటుంది. కానీ ఆమె కథ వెనుక అంతకు మించి ఎన్నో విషయాలు దాగి ఉన్నాయి. ఒక నటిగా ప్రేక్షకుల్లో ఇప్పటికే ఉన్న పాత ఆలోచలను, అభిప్రాయాలను మార్చేలా ఉండే వైవిధ్యమైన పాత్రలు చేయడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. అందుకే ఈ ఛాలెంజింగ్ పాత్రకు ఒకే చెప్పా. 'రామాయణ' థియేటర్లలోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు ఈ శూర్పణఖ పాత్రను ఒక కొత్త కోణంలో, విశాలమైన మనసుతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని ఆ పోస్ట్‌లో పేర్కొంది.



# డీప్‌ఫేక్ ఫోటోలపై మృణాల్ ఆగ్రహం

## తక్షణం తొలగించకపోతే చర్యలు



కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి సృష్టించే డీప్‌ఫేక్ ఫొటోలు సెలబ్రిటీలను ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. ఇప్పుడు నటి మృణాల్ ఠాకూర్ ఈ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఇటీవల ఎక్స్‌లోని ఒక పేజ్‌లో మృణాల్ మార్ఫింగ్ ఫొటోలు కన్పించాయి. అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. తాజాగా వీటిపై నటి స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నా డీప్‌ఫేక్ ఫొటోలను క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి పనులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. తక్షణమే వాటిని తొలగించండి. లేదంటే న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మృణాల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇకపై ఈ ఫొటోలను ఎవరు షేర్ చేసినా.. వారిపై కూడా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గతంలో రష్మికతో పాటు పలువురు హీరోయిన్లు ఇలాంటి ఏఐ ఆధారిత డీప్‌ఫేక్ కంటెంట్ బారిన పడిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో కొందరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటి ఫొటోలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య అని అన్నారు. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా ఉండటానికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఫౌజీ కోసం భారీ చార్మినార్ సెట్

## నిరంతరాయంగా షూటింగ్ కోసం ప్లాన్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి-లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొంది స్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్

# రామాయణపై అనుమానాలు ఉన్నాయి

## విడుదలకు ముందే చూపిస్తే మంచిది

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న 'రామాయణ' చిత్రం విడుదలకు ముందే వివాదంలో చిక్కుకుంది. దిల్లీలోని శ్రీ రామ్‌లీలా మహాసంఘ్ అధ్యక్షుడు అర్జున్ కుమార్ ఈ సినిమాపై ఆందోళనను వ్యక్తం చేస్తూ.. చిత్ర బృందానికి లేఖ రాశారు. సినిమా విడుదలయ్యే ముందే తమకు చూపించాలని.. లేదంటే నిరసనలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ చిత్రం హిందూ మత విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీసేలా ఉండకూడదనే ఉద్దేశంతో లేఖ రాస్తున్నట్లు అర్జున్ కుమాంలు భావోద్వేగాలు సరిగ్గా లేవని మాకు అనిపించింది. అలాగే, నటీనటుల కాస్ట్యూమ్స్ కూడా కొన్ని సన్నివేశాల్లో ఆమోదయోగ్యంగా లేవు. అందుకే ఈ సినిమా విడుదలకు ంకు అందిందని, అందుకే ముందుగానే స్క్రీనింగ్ నిర్వహించి వాటిని తొలగించాలని కోరుతున్నట్లు చెప్పారు. ఒకవేళ తమ అభ్యర్థనను మేకర్స్ పట్టించుకోకుండా.. సినిమాలో అభ్యంతరకర అంశాలు ఉంటే థియేటర్‌లలో నిరసనలు చేపడుతామని అర్జున్ కుమార్ హెచ్చరించారు.



# కరుప్ప విడుదల సమయంలో ఆర్థిక ఇబ్బందులు

## జ్యోతికి సమయానికి ఆదుకుందన్న సూర్య

ఇటీవల 'కరుప్పు'తో విజయాన్ని అందుకున్నారు అగ్ర కథానాయకుడు సూర్య. అయితే ఈ సినిమా సమయంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అందించిన మద్దతును తాజాగా గుర్తు చేసుకున్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఈ అంశంపై మాట్లాడారు. కరుప్పు సినిమా విడుదలకు ముందు చివరి నిమిషంలో ఆర్థిక పరమైన, పంపిణీ సమస్యలు ఎదురయ్యాయి. ఆ సమయంలో సినిమాను థియేటర్లలో ప్రదర్శించడం కోసం అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చింది. అది మా కుటుంబానికి పెద్ద రిస్క్. కానీ, జ్యోతిక నాపై ఉంచిన నమ్మకమే నేను ధైర్యంగా ముందడుగు వేసేలా చేసింది. ఆ రిస్క్ విషయంలో ఆమె నాకు కొండంత అండగా నిలిచిందని సూర్య పేర్కొన్నారు. దీనిపై ఇదే ఇంటర్వ్యూలో జ్యోతిక స్పందిస్తూ.. ఆ సినిమా విషయంలో పూర్తి ఘనత సూర్యకే చెందుతుందన్నారు. నేను ఈ ప్రశంసను స్వీకరించను. మేము ఏ నిర్ణయమైనా కలిసే తీసుకుంటాం. పిల్లల పెంపకం విషయంలోనూ మేమిద్దరం ఎప్పుడూ ఒకే అభిప్రాయంతో ఉంటాం. ముందు మేం చర్చించుకుని తర్వాత పిల్లలకు వివరిస్తాం అని తెలిపారు. ఇక 'కరుప్పు' గురించి సూర్య మాట్లాడుతూ.. ఆర్.జే బాలాజీ ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు రెండున్నర సంవత్సరాలు కష్టపడ్డారని అన్నారు. ఈ సినిమా విజయం చాలా మంది జీవితాలను మార్చేసిందని తెలిపారు. ఫైనాన్షియర్లు కూడా సహకరించారని వెల్లడించారు. సూర్య, త్రిష ప్రధానపాత్రల్లో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూలు చేసి విజయాన్ని సొంతం చేసుకుంది.




# సల్మాన్ ఖాన్, రెమ్యూనరేషన్ ముఖ్యం కాదు

## మంచి సినిమా నిర్మించాలన్నదే లక్ష్యం



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలెంటెడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా సినిమాకు సంబంధించి వస్తున్న వార్తలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో నటించేందుకు సల్మాన్ ఖాన్ తన పారితోషికాన్ని భారీగా తగ్గించుకున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలను సినిమా నిర్మాతలు తాజాగా ఖండించారు. ఆ ప్రచారమంతా పూర్తిగా నిరాధారమైనదని స్పష్టం చేశారు. ఇలాంటి ఊహాగానాలపై స్పందించడం కంటే, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభూతిని అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మేకర్స్ పేర్కొన్నారు. ఎస్‌విసి 63'గా పిలవబడుతున్న ఈ సినిమా ప్రస్తుతం అత్యంత కీలకమైన ముంబై యాక్షన్ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. 2027 ఈద్ కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతుండగా, ఇందులో భాగంగా ఆగస్టు 6 నుంచి ముంబైలో భారీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. దాదాపు ఆరు వారాల పాటు సాగనున్న ఈ షెడ్యూల్‌లో మూడు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు వందలాది మంది జూనియర్ ఆర్టిస్టులతో కూడిన పెద్ద ఎత్తున క్రౌడ్ సీన్స్ చిత్రీకరించనున్నారు. సెప్టెంబర్ అంతటా ఈ షూటింగ్ కొనసాగనుండగా, అక్టోబర్ నాటికి యాక్షన్ పార్ట్ మొత్తాన్ని పూర్తి చేయాలని చిత్ర యూనిట్ టార్గెట్ పెట్టుకుంది. సల్మాన్ ఖాన్ స్టంట్స్‌తో పాటు జనాల మూవ్‌మెంట్ కూడా చాలా కీలకంగా ఉండే ఈ షెడ్యూల్‌లో ప్రముఖ నటి నయనతార కూడా యూనిట్‌తో చేరనున్నట్లు

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma